KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక
## రాయలసీమ
చిత్తూరు | అన్నమయ్య | అనంతపురం
కర్నూలు | కడప | నెల్లూరు
బుధవారం 3 జూన్ 2026 పేజీలు 16

# జిల్లాలో 31 మామిడి గుజ్జు పరిశ్రమలు ఉన్నాయి



## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు, జూన్ 02, (మనసులో మాట) : -**

జిల్లాలో 31 మామిడి గుజ్జు పరిశ్రమలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు.మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 31 మామిడి గుజ్జు పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. ఈ మామిడి సీజన్ లో రైతుల నుండి గుజ్జు పరిశ్రమల వారు ..మిగతా 2లో




# రైల్వే, హైవే ప్రాజెక్టులపై వేగం పెంచాలి

- రెవెన్యూ పీ.జీ.ఆర్.ఎస్, రిసర్వే, 22A నిషేధిత జాబితా కేసులను మొదటి ప్రాధాన్యత తో పరిష్కారం చూపాలి
- జిల్లా కలెక్టర్ డా., ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)జూన్ 02:**

రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను,భూ సమస్యలు, రెవెన్యూ పీ.జీ.ఆర్.ఎస్, రిసర్వే, 22A నిషేధిత జాబితా కేసుల పరిష్కారం, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలీకరణ, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, త్వరితగతిన పూర్తి చేయాలని,రైల్వే ప్రాజెక్ట్ పనులు,శ్రీ సిటీ ఫేస్ 2, ఎల్ జి ఫేస్2, కొల్లాడం, ఇరుగుళం, ..మిగతా 6లో



## రాప్తాడు, ధర్మవరం అభివృద్ధి పనులపై సీఎంకు వినతి

- ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా కలిసిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
- పేరూరు ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి
- హంద్రీనీవా పీఏబీఆర్ కాలువల అనుసంధానంపై మరోసారి సీఎం దృష్టికి

**ధర్మవరం 02 (మనసులో మాట):**

రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని కీలక అభివృద్ధి పనులు, సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. ఉదయం ఎస్ఐఆర్ పై సీఎం చంద్రబాబు నిర్వహించిన సమావేశంలో వీరు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రితో సచివాలయంలో వారు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఇందులో ప్రధానంగా జీడిపల్లి పేరూరు రిజర్వాయర్ కాలువ కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం గురించి ప్రస్తావించారు. పరిటాల రవీంద్ర సాగునీటి పథకానికి 2018 లోనే భూసేకరణ చేశారని అయితే ..మిగతా2లో



## కార్యకర్తల బలోపేతానికి విస్తృత చర్చ...

2

- నేదురుమల్లితో తిరుపతి ఎంపీ భేటీ

## హనుమంత వాహనంపై కల్యాణ వేంకటేశ్వరుని అభయహస్తం



- భక్తి, శక్తి, శరణాగతికి ప్రతీకగా దివ్యమంగళ విహారం
- చెక్కభజనలు, కోలాటాలతో మారుమోగిన నారాయణవనం
- గోవింద నామస్మరణతో పరవశించిన భక్తజనం

10

# రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో కీలక అభివృద్ధి పనులపై సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి

- ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా కలిసిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
- పేరూరు ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి
- హంద్రీనీవా -పీఏబీఆర్ కాలువల అనుసంధానంపై మరోసారి సీఎం దృష్టికి
- ఇంకా కొన్ని సమస్యలు, అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రికి వినతి పత్రం
- సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**ధర్మవరం 02 (మనసులో మాట)**

రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని కీలక అభివృద్ధి పనులు, సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. ఉదయం ఎస్ఐఆర్ పై సీఎం చంద్రబాబు నిర్వహించిన సమావేశంలో వీరు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రితో సచివాలయంలో వారు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఇందులో ప్రధానంగా జీడిపల్లి పేరూరు రిజర్వాయర్ కాలువ కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం గురించి ప్రస్తావించారు. పరిటాల రవీంద్ర సాగునీటి పథకానికి 2018 లోనే భూసేకరణ చేశారని అయితే అప్పట్లో ప్రభుత్వం మారడం వల్ల వైసిపి వారు ఈ ప్రాజెక్టును పూర్తిగా పక్కన పడేశారన్నారు. ఈ ప్రాజెక్టు కోసం రైతులు ప్రభుత్వంపై నమ్మకంతో దాదాపు వెయ్యి ఎకరాల వరకు భూములు ఇచ్చారన్నారు. 201819లో కేవలం 95 ఎకరాలకు మాత్రమే రూ.5.20 కోట్ల పరిహారం చెల్లించగా, మిగిలిన 915 ఎకరాలకు సంబంధించిన సుమారు రూ.50.75 కోట్ల పరిహారం ఇప్పటికీ చెల్లించలేదన్నారు. భూములు కోల్పోయిన రైతులు గత ఎనిమిదేళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్నారని.. భూములు కోల్పోవడంతో పాటు పంటల ఆదాయాన్ని కూడా కోల్పోయారన్నారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు 2025 మార్చి 30న సుమారు రూ.45 కోట్ల నష్టపరిహారం చెల్లించినప్పటికీ, అప్పర్ పెన్నార్ ప్రాజెక్టుకు చెల్లించాల్సిన రూ.55 కోట్లలో కేవలం రూ.2 కోట్లు మాత్రమే విడుదల చేశారని.. ఇంకా దాదాపు రూ.53 కోట్ల నష్టపరిహారం రైతులకు అందాల్సి ఉండటంతో రైతుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారాన్ని తక్షణమే విడుదల చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల రైతాంగానికి సాగు, తాగునీటి భద్రత కల్పించేందుకు హంద్రీనీవా మెయిన్ కెనాల్‌ను పీఏబీఆర్ కుడి కాలువతో అనుసంధానం చేయాలని కోరారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు, నీటి కొరత కారణంగా పీఏబీఆర్ కెనాల్ పరిధిలోని చెరువులు పూర్తిస్థాయిలో నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ ఈ కాలువ ద్వారా రెండు జిల్లాల్లో 49 మైనర్ ఇరిగేషన్ చెరువులకు నీరు అందించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం పీఏబీఆర్ ద్వారా వస్తున్న నీరు సరిపోవటం లేదని అందుకే హంద్రీనీవా కాలువ ద్వారా అనుసంధానం చేస్తే ఈ చెరువులకు పూర్తిస్థాయిలో నీరు అందించవచ్చన్నారు. 150 క్యూసెక్కుల నీటిని 70 రోజులపాటు విడుదల చేసే విధంగా 0.90 టీఎంసీ నీటి కేటాయింపు అవసరం ఉందని ఈ లింక్ ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు రూ.4.50 కోట్ల వ్యయం అవసరమవుతుందన్నారు. మరోవైపు రాప్తాడు వ్యవసాయ మార్కెట్ కమిటీకి భూమి కేటాయింపుపై ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు. ధర్మవరం నియోజకవర్గంలో రహదారి, వంతెన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ధర్మవరం - ఎన్.హెచ్ 42 రహదారిపై దెబ్బతిన్న కాజ్‌వేకు అత్యవసర మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కాజ్‌వే మరమ్మతుల కోసం రూ.90 లక్షలు మంజూరు చేయాలన్నారు. ధర్మవరం-ధర్మపురి రహదారిలో గంగమ్మగుడి సమీపంలో చిత్రావతి నదిపై ఉన్న లోలెవల్ కాజ్‌వే స్థానంలో హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.6.30 కోట్లు అవసరం ఉంటుందని వివరించారు. ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ చేసిన విజ్ఞప్తులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఇందులో కొన్నింటికి ఇప్పటికే ఆదేశించామని... మిగిలిన వాటిని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు....

# పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయాలి



- గూడూరు నగర మండల పార్టీ అధ్యక్షులు దయాకర్

**గూడూరు ( మనసులో మాట ) జూన్ 02:**

భారతీయ జనతా పార్టీ కార్యక్రమాలను నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృతం చేయాలని గూడూరు నగర మండల పార్టీ అధ్యక్షులు కే దయాకర్ సూచించారు. పార్టీ ఆదేశాల మేరకు జూన్ నెల లో చేయాల్సిన పార్టీ కార్యక్రమాలపై కార్యాలయంలో నగర మండల పార్టీ అధ్యక్షులు దయాకర్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ప్రతినెల ఒకటవ తేదీ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఈనెల 5వ తేదీన ఇందిరానగర్ లో అమ్మ పేరిట మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడానికి అందరూ తప్ప సరిగా రావాలని.ఎస్ ఐ ఆర్ పై అవగాహన కార్యక్రమం, బి ఎల్ ఓ 2 బూత్ లెవల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాల నిర్వహణ పై చర్చించారు. మన ఊరు మన జెండా కార్యక్రమంలో అర్బన్ మండలంలో 25 జండాలను అన్ని వార్డుల్లో ప్రజా సమూహము ఉండే చోట జెండా రచ్చ ఏర్పాటుచేసి, జెండాను ఎగరవేయాలని, శక్తి కేంద్ర లలో, మండల కమిటీ సభ్యుల ఇళ్ల పైన, అదేవిధంగా భూత అధ్యక్షులు, మోర్చా అధ్యక్షులు కార్యకర్తలు గృహముల పైన అర్బన్ మండలంలో సుమారు 100జెండాలు ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరికట్ల బాలకృష్ణ నాయుడు, మండల ఉపాధ్యక్షులు ఐ సురేష్ బాబు, గుంజి శ్రీనివాసరావు, జీవీ నాయుడు, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేమా బాలామణి, దాసరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులు పర్చూరు బాలకృష్ణ గౌడ్. ఎం రవీంద్రబాబు, ఓబీసీ అధ్యక్షులు.. కటకాల సురేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు.. దట్టం మధుసూదన్, ఇంద్ర వర్ధన్, కార్యకర్తలు.. ఎస్కే అక్బర్, ప్రసాద్, ఎస్ వాసనాయుడు, చంద్రరాజు,పాల్గొన్నారు..

# జిల్లాలో 31 మామిడి గుజ్జు పరిశ్రమలు ఉన్నాయి



జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు, జూన్ 02, (మనసులో మాట) :**

జిల్లాలో 31 మామిడి గుజ్జు పరిశ్రమలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 31 మామిడి గుజ్జు పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. ఈ మామిడి సీజన్ లో రైతుల నుండి గుజ్జు పరిశ్రమల వారు తోతాపురి మామిడి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమల నుండి చెల్లించే నగదు మామిడి గుజ్జు అమ్మకంను బట్టి రైతులకు పరిశ్రమల యాజమాన్యం అందిస్తున్నారన్నారు. గత సంవత్సరం కన్నా ఇప్పుడు ఎక్కువ పంట రావడం జరుగుతుందన్నారు. రైతులు కూడా మామిడి కాయలు పక్వంకు వచ్చిన తరువాత కోస్తే మంచి రేటు వస్తుందని, 53 హెక్టార్లు తోతాపురి ఉందన్నారు. 5 లక్షల మెట్రిక్ టన్నులు వస్తే నాలుగు నుండి నాలుగున్నర మెట్రిక్ టన్నులు తీసుకున్న నార్త్ ఇండియా 50% క్రిష్ణగిరి 50% ఇవ్వడం జరుగుతుందన్నారు. క్రిష్ణగిరి కలెక్టర్ గారితో మాట్లాడి మంచి రేటు వచ్చేలా చూస్తానని తెలిపారు.

# కార్యకర్తల బలోపేతానికి విస్తృత చర్చ...



- నేదురుమల్లితో తిరుపతి ఎంపీ భేటీ

**వెంకటగిరి జూన్ 2 (మనసులో మాట):**

తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దెల గురుమూర్తి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు .స్థానిక నేదురు మల్లి నివాసంలో జరిగిన ఈ భేటీలో నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, పార్టీ సంస్థాగత నిర్మాణం, కార్యకర్తల బలోపేతం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ నెల 4వ తేదీ నుంచి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసనకార్యక్రమాలవిజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఇద్దరు నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు. పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై మరింత చురుకుగా పనిచేయాలని, కార్యక్రమాలనుసమన్వయంతోనిర్వహించాలనిచర్చించుకున్నారు.

మనసులోమాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బర్రెలజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# గిరిజన కాలనీలో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు



**నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) జూన్ 02:**
ఉమ్మడి నెల్లూరు జిల్లా వాకాడు,చిట్టమూరు మండలాల్లోని గిరిజన కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న గర్భిణీ స్త్రీలకు మంగళవారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం వి రావు ఫౌండేషన్ నిర్వాహకులు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. కోట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని వాకాడు మండలం కొండూరు పంచాయతీ పరిధిలో ఉన్న బూడిదల వాగు గిరిజన కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు నిర్వహించి గర్భవతులకు సారె చీర గాజులు పసుపు కుంకుమ పూలు పండ్లు స్వీటు హిందూ సాంప్రదాయ బద్ధంగా సామూహిక శ్రీమంతం నిర్వహించారు. అదేవిధంగా కిశోర బాలికలకు పౌష్టికాహారాన్ని అందజేసి, వేసవి వడగాలిపులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్త చరిగా హోమియో మందులను పంపిణీ చేశారు. బూడిదల వాగు గిరిజన కాలనీలో కిశోర బాలికలకు పౌష్టికాహారాన్ని అందజేయడమే కాక వేసవి కాలులకు వడదెబ్బకు గురి కాకుండా హోమియో మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం. వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి అంగన్వాడీ సిబ్బంది విజయమ్మ అరుణమ్మ గర్భవతులు కిశోర బాలికలు అంగనవాడి పరిధిలోని చిన్నారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీపై వైసీపీది రాజకీయ కుట్ర: టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి ధ్వజం

**రైల్వే కోడూరు జూన్ 2 మనసులో మాట:**
రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా జరిగిన మెగా డీఎస్సీ ప్రక్రియపై వైకాపా నాయకులు బురదజల్లే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని, డీఎస్సీ మీద ఆ పార్టీ నేతలు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య (టీఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బి. జగదీశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ఐదేళ్ల తుగ్లక్ పాలనలో ఒక్కటంటే ఒక్క మెగా డీఎస్సీ ఇవ్వకుండా, జాబ్ క్యాలెండర్ అంటూ అబద్ధపు ప్రచారాలతో నిరుద్యోగ యువతను నట్టేట ముంచిన వైకాపా నాయకులకు ఈరోజు డీఎస్సీ నియామకాల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీపైనే మొదటి సంతకం చేశారని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ ద్వారా 15,941 మంది నిరుద్యోగులకు కేవలం 148 రోజుల్లోనే రికార్డు స్థాయిలో నియామకాలు పూర్తి చేసినట్లు వెల్లడించారు. అభ్యర్థులంతా ఎంపికై,



నియామక పత్రాలు అందుకుని, ప్రస్తుతం ఆనందంగా పాఠశాలల్లో ఉద్యోగాలు చేసుకుంటుంటే.. కడపలో వైసీపీ నేతలు రవీంద్రనాథ్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ఆదిత్య రెడ్డి దొంగ ధర్నాలు, రాజకీయ డ్రామాలకు తెరలేపడం దుర్మార్గమన్నారు. ఈ మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి జగన్ రెడ్డి అండ్ కో సానుభూతిపరులతో ఏకంగా 241 కోర్టు కేసులు వేయించినా, కూటమి ప్రభుత్వం ఎక్కడా చిన్న పొరపాటుకు కూడా తావులేకుండా పూర్తి చట్టబద్ధంగా, పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేసిందని స్పష్టం చేశారు. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సంస్థ టీసీఎస్ అయాన్ ద్వారా కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సిబిటి) విధానంలో, కట్టుదిట్టమైన నిఘా మధ్య ఈ పరీక్షలు జరిగాయి కాబట్టే న్యాయస్థానాలు కూడా ఎక్కడా నియామకాలను అడ్డుకోలేదని వివరించారు. మెరిట్ లిస్టులు, ర్యాంకులు, క్యాస్ట్ కేటగిరీలతో సహా పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచి, ఎస్సీ వర్గీకరణ, మహిళా, దివ్యాంగుల రిజర్వేషన్లను పక్కాగా అమలు చేస్తుంటే.. తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి నిరుద్యోగ యువత పేరుతో మళ్లీ తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఇప్పటికైనా నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకోవడం, ఉపాధ్యాయులను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని హితవు పలికారు. జగన్ రెడ్డి డైరెక్ట్ చేసిన ఈ దొంగ ధర్నాల వెనుక ఉన్న కుట్రలను యువత గమనిస్తూనే ఉన్నారని, గత అక్రమాలను, అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే ఈ ద్రావిడ ప్రాణాయామాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇందులో నిరుద్యోగులపై ఉన్న ప్రేమ సున్నా అని, వైసీపీ ఆడుతున్న రాజకీయ వేషాలకు బద్వేల్ నియోజకవర్గ యువతతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులంతా కలిసి రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని జగదీశ్వర్ రెడ్డి హెచ్చరించారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సాయి షణ్ముఖ సత్తా

- జేఈఈ- అడ్వాన్స్డ్ పరీక్షలలో ఉత్తమ ర్యాంకు సాధించిన మదర్ తెరిసా జూనియర్ కళాశాల విద్యార్థి సాయి షణ్ముఖ



**పలమనేరు జూన్ 2 (మనసులో మాట) :**
గత మే నెలలో జరిగిన జేఈఈ అడ్వాన్స్ పరీక్షలలో పలమనేరులోని మదర్ తెరిసా జూనియర్ కళాశాల విద్యార్థి ఎంపీసీ గ్రూపుకు చెందిన కె.ఆర్ సాయి షణ్ముఖ జాతీయస్థాయిలో అనగా ఆల్ ఇండియా ర్యాంక్ 6139 సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు తెలిపారు. ఉత్తమ ర్యాంకును సాధించిన ఈ విద్యార్థిని వీరి తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి, అధ్యాపక బృందానికి కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు తో పాటు చైర్మన్ ఎం ఆర్ సునీల్, డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ దివాకర్ రెడ్డి, ఇతర అధ్యాపకులు అభినందించారు.

# డాక్టర్ రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన నాగార్జున రెడ్డి

**బద్వేలు, మనసులో మాట, జూన్ 2:**
నియోజకవర్గంలోని పోరుమామిళ్ల మండలం పోరుమామిళ్ల గ్రామంలోని ప్రముఖ డాక్టర్ గంటా రాజశేఖర్ తండ్రి గంటా రామయ్య నిన్నటి రోజు తిరుపతి ఆసుపత్రిలో చనిపోవడం జరిగింది. మంగళవారం పోరుమామిళ్లలోని వారి ఇంటికి తీసుకొచ్చిన విషయం తెలిసిన వెంటనే మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి వారి ఇంటికి వెళ్లి రామయ్య పార్థిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఆ తర్వాత డాక్టర్ రాజశేఖర్ వారి కుటుంబ సభ్యులను



పరామర్శించడం జరిగింది వారి వెంట వైసీపీ నాయకులు రాళ్లపల్లి నరసింహులు. జె.కె. ఇతరులు ఉన్నారు.

# గంగన్నపాలెంలో గ్రామసభ.. అధికారుల తీరుపై రైతుల నిరసన!

**నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) జూన్ 02:**
79 ఏళ్ల స్వతంత్ర భారతంలో కూడా సామాన్యుడి గొంతుకకు విలువ లేదా? అంటే, మంగళవారం వాకాడు మండలం గంగన్నపాలెం గ్రామంలో జరిగిన గ్రామసభ దృశ్యాలు చూస్తుంటే ఔననే అనిపిస్తోంది. గత ఏడాది జరిగిన రీసర్వేలో చోటుచేసుకున్న తప్పిదాలను సరిదిద్దుతామంటూ 'గ్రామసభ' పేరుతో పిలుపునిచ్చిన రెవెన్యూ అధికారుల తీరు, ఇప్పుడు గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**తెలియని సమాచారం.. కూలి పనుల్లో రైతులు**

గ్రామసభ నిర్వహణపై అధికారులు ప్రదర్శించిన అత్యుత్సాహం, రైతుల పాలిట శాపంగా మారింది. ఉదయం 7 గంటలకు సభ ఉంటుందని హడావిడిగా సమాచారం అందించడం వల్ల, నిత్యం జీవనోపాధి కోసం పనులకు వెళ్లే పేద రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. "సమాచారం ముందుగా అందిఉంటే మా పనులు మానుకుని వచ్చేవారమే కదా! మా కడుపు నింపుకోవడానికి నారు మళ్లకు, కూలి పనులకు వెళ్ళిపోయాము. ఇలా ఆఖరి నిమిషంలో చెబితే మేమేం చేయాలి?" అంటూ పలువురు రైతులు ఫోన్ల ద్వారా తమ ఆవేదనను



వ్యక్తం చేశారు.

**10 గంటల సభ.. 11 దాటినా రాని అధికారులు!**

సభ ఉంటుందని నమ్మి, తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆశతో ఉదయం 10 గంటల నుంచే పాడి రైతులు అక్కడ వేచి చూశారు. గంటలు గడుస్తున్నా అధికారుల జాడ లేదు. ఎండలో నిలబడి, "మా సమస్యలు మా బతుకులు ఇంతేనా? అధికారుల కోసం మేమెంత కాలం నిరీక్షించాలి?" అని ప్రశ్నిస్తున్న తీరు, వారి నిస్సహాయతను కళ్లకు కట్టింది.

**దళితులకు ఆమడ దూరంలో.. అధికారుల వివక్ష?**

గంగన్నపాలెం గ్రామంలో ఎక్కువ సంఖ్యలో ఉన్నది పేద రైతులు మరియు దళితులే. వీరిలో చాలా మందికి ఉన్నది ఎకరా, రెండు ఎకరాల భూమి మాత్రమే. సభను వారికే ప్రాధాన్యత ఇచ్చేలా దళిత



వాడలోనో లేదా గ్రామ పాఠశాల వద్దనో నిర్వహించాల్సింది పోయి, దళితులకు ఏమాత్రం అందుబాటులో లేని చోట, ప్రతిసారి కేవలం పెద్ద రైతుల ఇళ్ల చుట్టూ నిర్వహించడం వెనుక ఆంతర్యం ఏమిటి? అని గ్రామస్తులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. స్వతంత్రం వచ్చి 79 ఏళ్లు దాటినా, నేటికీ సామాజిక వివక్ష గ్రామసభల్లో కూడా కొనసాగుతుండటం దారుణమని వారు మండిపడుతున్నారు.

**అధికారుల తీరుపై ఆవేదనతో నిరసన:**

గ్రామస్తుల సమస్యలను తెలుసుకోవాల్సిన అధికారులే, ప్రజలను ఇబ్బందులకు గురిచేయడంపై ఉన్నతాధికారులు స్పందించాలని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని గంగన్నపాలెం రైతులు కోరుతున్నారు. ప్రజల సమయాన్ని, సమస్యలను గౌరవించని ఇటువంటి 'గ్రామ సభలు' ఎవరి కోసం అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

# కడప జిల్లా ఖాకీ వ్యవస్థలోనే గంజాయి కలకలం

- హోంగార్డు సహా ఇద్దరి అరెస్ట్
- 2 కిలోల గంజాయి స్వాధీనం
- వివరాలు వెల్లడించిన కడప అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ప్రకాష్ బాబు




**కడప జూన్ 2 (మనసులో మాట):**

గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసు శాఖ ఉక్కుపాదం మోపుతున్న తరుణంలోనే పోలీసు విభాగానికి చెందిన ఓ హోంగార్డు గంజాయి కేసులో పట్టుబడటం జిల్లాలో సంచలనంగా మారింది. చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి సుమారు రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ప్రకాష్‌బాబు వివరాలు వెల్లడించారు. కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, కడప ఇన్‌చార్జి డీఎస్పీ బి. బాలస్వామిరెడ్డి పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ చేపట్టారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. . అరెస్టయిన వారిలో ప్రకాష్‌నగర్‌కు చెందిన కటిగండ్ల రమేష్‌బాబు (46), సీకే దిన్నె మండలం ఇందిరానగర్‌కు చెందిన చిలకల చాన్‌బాష (37) ఉన్నారు. వీరిలో రమేష్‌బాబు కడప కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చిన్నచౌక్ సీఐ బి. రామకృష్ణారెడ్డి, ఎస్ఐ టి. హరిప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రకాష్‌నగర్ ప్రాంతంలో నిఘా ఉంచి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

**ఒడిశా నుంచి సరఫరా.. కడపలో విక్రయాలు:**

పోలీసుల విచారణలో కటిగండ్ల రమేష్‌బాబు ఒడిశా రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని ఏనుగగూడ గ్రామానికి చెందిన నగేష్ అనే వ్యక్తి వద్ద నుంచి తక్కువ ధరకే గంజాయి కొనుగోలు చేసి కడపకు తీసుకొచ్చినట్లు వెల్లడైంది. అనంతరం స్థానికంగా చిలకల చాన్‌బాష, అతని భార్య సుబ్బమ్మ అలియాస్ ప్యారి, కొర్రపాటి రమేష్ అలియాస్ రమేష్‌తో పాటు మరికొందరికి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు నిందితులు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో మరెవరి ప్రమేయం ఉందనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. గంజాయి విక్రయాలు, కొనుగోళ్లు, అక్రమ రవాణాపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా కొనసాగుతోందని అధికారులు తెలిపారు. మాదకద్రవ్యాల వ్యాపారంలో పాల్గొనే వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేసి నగర బహిష్కరణ వంటి చర్యలు కూడా చేపడతామని హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కేసును ఛేదించి గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన చిన్నచౌక్ సీఐ బి. రామకృష్ణారెడ్డి, ఎస్ఐ టి. హరిప్రసాద్, ప్రొద్దుటూరు ఫ్యాక్షన్ జోన్ ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి, పోలీసు సిబ్బంది వేణు, శివకుమార్, ప్రదీప్‌కుమార్, సుధాకర్ యాదవ్, మాధవరెడ్డి, నాగరాజు, నార్కోటిక్ బృంద సభ్యులు బాషా, ఇస్మాయిల్ తదితరులను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అభినందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎన్. సుధాకర్, కడప ఇన్‌చార్జి డీఎస్పీ బాలస్వామిరెడ్డి, కడప చిన్నచౌక్ సిఐ బి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు

# సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో




**పలమనేరు జూన్ 2( మనసులో మాట) :**

గంగవరం మండల పరిధిలోని కల్లుపల్లి గ్రామంలో ఉన్న సచివాలయమును అకస్మికంగా గంగవరం ఎంపీడీవో సురేష్ బాబు విజిట్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పంచాయతీ పరిధిలోని సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా జిల్లా దళిత నాయకుడు సామాజిక సేవ కార్యకర్త కే. చిన్న మాట్లాడుతూ... ఎస్సీ గ్రామంలో గత సుమారు 15 రోజుల నుండి నీటి సమస్య ఉందని తెలియజేయడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన అధికారి రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మణ్ కుమార్, సచివాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**పలమనేరు జూన్ 2 ( మనసులో మాట):**

పలమనేరు పాతపేటలో వెలసియుండు శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానం నందు అధికమాసం సందర్భంగా వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు ముత్తైదువులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహికంగా 33 స్తోత్రాలతో 33 పుష్పాలతో స్వామివారిని పూజించి స్వామి వారి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతులను ఇచ్చారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# భక్తుల ఆరోగ్య భద్రతే టీటీడీ ప్రధాన లక్ష్యం- టీటీడీ అదనపు ఈవో




**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 2**

భక్తుల ఆరోగ్యం, ఆహార భద్రతకు టీటీడీ అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని ఎస్వీ మ్యూజియం ఆడిటోరియంలో మంగళవారం, టీటీడీ ఆరోగ్య శాఖ, FSSAI, నెస్లే ఇండియా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆహార భద్రత, పరిశుభ్రతలపై మూడు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ తిరుమలకు ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు విచ్చేస్తున్న నేపథ్యంలో వారికి నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించడం టీటీడీ బాధ్యత అని అన్నారు. ఆహార తయారీ, నిల్వ, పంపిణీ ప్రక్రియల్లో పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఇప్పటికే తిరుమలలో ఆహార భద్రత, పరిశుభ్రతపై పలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించినప్పటికీ, వాటిని నిరంతరం కొనసాగించేందుకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో అవసరమని చెప్పారు. టీటీడీ అన్నప్రసాదంలో నాణ్యమైన ఆహార ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తోందన్నారు. అదే రీతిలో తిరుమలలోని వివిధ హోటల్స్ కూడా ఉన్నత ఆహార ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. తిరుమలలో ప్రస్తుతం సుమారు 325 దుకాణాల్లో(street vendors) ఆహార విక్రయ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, వాటిలో దాదాపు 1,300 మంది సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. సంస్థల యజమానులు తమ సిబ్బందికి పరిశుభ్రత, ఆహార భద్రత ప్రమాణాలపై నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.నెస్లే ఇండియా సంస్థ ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న వారికి గ్లోవ్స్, ఆప్రాన్, సబ్బులు, టోపీలు తదితర వస్తువులు ఉండే కిట్లను ఉచితంగా అందజేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ఆహార విక్రయ కేంద్రాల్లో మరింత పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడి భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అందరూ కృషి చేయాలని అన్నారు.ఈ శిక్షణలో ఆహార భద్రతా ప్రమాణాలు, చట్టబద్ధ నిబంధనలు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార నిర్వహణ విధానాలపై అవగాహన కల్పించి ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన తిరుమలలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచడం, భక్తులకు సురక్షితమైన ఆహారం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అదనపు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీ సోమన్నారాయణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధారాణి, క్వాలిటీ మేనేజర్ శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి, FSSAI ప్రతినిధులు, నెస్లే ఇండియా మేనేజర్ వసీమ్ అహ్మద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో భారీ చోరీ.. బంగారం, వెండి, నగదు అపహరణ



**శ్రీకాళహస్తి జూన్ 02 (మనసులో మాట)**

శ్రీకాళహస్తి పట్టణంలోని బంగారమ్మ కాలనీలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. స్థానికుల వివరాల మేరకు, బంగారమ్మ కాలనీ 1వ వీధిలో నివాసం ఉంటున్న జ్యోతి అనే మహిళ తన కుమారుడు నరేష్ కుమార్ వద్దకు ఢిల్లీ వెళ్లారు. దీంతో ఇల్లు కొద్ది రోజులుగా ఖాళీగా ఉంది.ప్రతిరోజూ ఇంటిని శుభ్రం చేసేందుకు వచ్చే ఆమె కుమార్తె మంగళవారం ఉదయం ఇంటికి రాగా, ప్రధాన తలుపులు పగులగొట్టి ఉండటాన్ని గమనించింది. వెంటనే లోపలికి వెళ్లి చూడగా ఇంట్లోని వస్తువులు చిందరవందరగా ఉండటంతో పాటు బీరువా కూడా పగులగొట్టబడినట్లు గుర్తించింది. దుండగులు ఇంట్లోని మూడున్నర సవర్ల బంగారం, రెండు కిలోల వెండి వస్తువులు, రూ.48 వేల నగదును అపహరించినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. చోరీపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గంగమ్మ జాతర్లకు వెంకన్న సారె సమర్పణ



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 2**

తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీ హరిపురం కాలనీ, చెంచువారి కాలనీలలో జరుగుతున్న గంగమ్మ జాతర్లకు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి సారెను సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు, చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయ కర్త చెవిరెడ్డిమోహిత్‌రెడ్డి పట్టువస్త్రాలు అందజేశారు. ముందుగా హరిపురం కాలనీలోని నడివీధి గంగమ్మకు సారెను అందజేసి పూజలు చేశారు. అనంతరం చెంచువారి కాలనీలో అమ్మవారికి సారెను అందించారు. వెంకన్న ఆలయం నుంచి వచ్చిన సారెకు గ్రామపెద్దలు, జాతర నిర్వాహకులు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రత్నమ్మ, పేరూరు మాజీ సర్పంచ్ దామినేటి కేశవులుతో పాటు స్థానిక పార్టీ నేతలు, కార్యకర్తలు వున్నారు.

# చెన్నూరు లోమలేరియా వ్యతిరేక ర్యాలీ



**చెన్నూరు, మనసులో మాట, జూన్ 02:**

జూన్ 1 తేదీ నుండి జూన్ 30 తేదీ వరకు మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు సందర్భంగా మంగళవారం చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చెన్నూరు పురవిధులగుండార్యాలీనిర్వంచారు.ఆశ డే మీటింగ్ సందర్భంగా వినయకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మలేరియా వ్యతిరేక ర్యాలీ నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమంలో రాజశేఖర్ మండల మలేరియా అధికారి మురళీధర్ మాట్లాడుతూ ధోమలుపెరగడనికి సీజన్ ప్రారంభం అవుతున్నదనితెలిపారు. వర్శకాలం ప్రారంభం అవతున్నందున ధోమలు పెరుగుతాయిఅన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ ఇ . లక్ష్మీదేవి హెచ్ ఎస్. సుబ్బరామయ్య హెల్త్ అసిస్టెంట్ .ఎన్ఎంలు .ఆశకార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగినది.

# మత్తుకు దూరంగా ఉండండి భవిష్యత్తును కాపాడుకోండి





- **గంజాయి నిర్మూలనకు తిరుపతి జిల్లా పోలీసుల ప్రత్యేక కార్యాచరణ.**
- **జిల్లా వ్యాప్తంగా "మెగా గంజాయి టెస్టింగ్" కార్యక్రమాల నిర్వహణ.**
- **గంజాయి వినియోగదారులను గుర్తించి కౌన్సిలింగ్ ద్వారా మార్పుకు చర్యలు**
- **యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పిస్తున్న పోలీసులు**
- **డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా" లక్ష్యంతో నిరంతర చర్యలు.**

**తిరుపతి ప్రతినిధి మనసులో మాట) జూన్ 2:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు,పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపడుతోంది. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం, సమాజాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా పరిధిలోని ప్రతి సబ్ డివిజన్‌లో సంబంధిత డీఎస్పీల ఆధ్వర్యంలో "మెగా గంజాయి టెస్టింగ్" కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. అనుమానిత ప్రాంతాలు, పరిశ్రమలు, కార్మికుల సమూహాలు మరియు ఇతర గుర్తించిన ప్రదేశాలలో గంజాయి పరీక్షలు నిర్వహిస్తూ, మత్తు పదార్థాల వినియోగాన్ని గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.గంజాయి పరీక్షల్లో పాజిటివ్‌గా గుర్తించిన వ్యక్తులకు కేవలం చట్టపరమైన చర్యలకే పరిమితం కాకుండా, వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో కౌన్సిలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, ఆర్థిక మరియు సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ వారిని సన్మార్గంలోకి తీసుకురావడానికి పోలీసులు కృషి చేస్తున్నారు.ఈ నేపథ్యంలో నేడు శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలో, డీఎస్పీ గారి పర్యవేక్షణలో, తొట్టంబేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కజారియా ఫ్యాక్టరీ మరియు విఫార్మ్ పరిశ్రమల కార్మికులకు మెగా గంజాయి టెస్టింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఎస్ఐలు, పోలీసు సిబ్బంది సమక్షంలో కార్మికులకు పరీక్షలు నిర్వహించారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజలు, యువత, విద్యాసంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు మరియు తల్లిదండ్రులు పోలీస్ శాఖకు సహకరించాలని తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు. "మత్తుకు దూరంగా ఉండండి - భవిష్యత్తును కాపాడుకోండి" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా కుటుంబ వ్యవస్థను, సమాజ శాంతి భద్రతలను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి మరియు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలి. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉంది. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1972 (ఈగల్) లేదా 112 పోలీసులకు తెలియజేసి ప్రజలు సహకరించాలి. ప్రజల భాగస్వామ్యంతోనే 'డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా' లక్ష్యాన్ని విజయవంతంగా సాధించగలమని తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., పేర్కొన్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళాలు

**ధర్మవరం జూన్ 02 (మనసులో మాట):**



పట్టణంలోని ఎల్సీకే పురంలో నూతనంగా నిర్మిస్తున్న ధన్వంతవరి వైద్య నారాయణ శ్రీ త్యాగరాజ స్వామి ఆలయానికి పట్టణ చేనేత ప్రముఖుడు, టిడిపి నాయకుడు అయిన సంధ్యా రాఘవ తనవంతుగా 50వేల రూపాయల విరాళాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన వంతుగా ఆలయానికి విరాళం ఇవ్వడం జరిగిందని తెలుపుతూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. తదుపరి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సందరాఘవా కు కృతజ్ఞతలు తెలియజేశారు.

మనసులో మాట

# రైల్వే, జాతీయ రహదారి పనులు వేగవంతం చేయాలి

(మొదటి పేజ్ తరువాయి )




నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,రాయల్ ఎంఫిల్డ్ జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ 2, ఎల్ జి ఫేస్2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, రైల్వే ప్రాజెక్టు అధికారి వామన మూర్తి, సదరన్ రైల్వే అధికారి శశిభూషన్,నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎల్. శివకుమార్, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్,ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. శ్రీ సిటీ ఫేజ్ 2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ 1,2, 3 రాయల్ ఎంఫిల్డ్,.కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి శ్రీకాళహస్తి, ఏర్పేడు పూడి, గుమ్మడి పూండిగూడూరు, గూడూరురేణిగుంట, తిరుపతి కాట్పడి, తిరుపతి పాకాల, అర్కొణం రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, నాయుడుపేటరేణిగుంట, రేణిగుంట కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్సేర్, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజికం డ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.రెవెన్యూ పీ.జీ.ఆర్.ఎస్. ద్వారా అందిన ప్రజా ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రీసర్వే కార్యక్రమాన్ని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి భూ యజమానుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. 22A నిషేధిత జాబితాలో ఉన్న కేసులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత కలిగిన వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలీకరణ ప్రక్రియను వేగవంతం చేసి, భూ రికార్డులను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అలాగే అర్హులైన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీని వేగవంతం చేయాలని, ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, తిరుపతి,శ్రీకాళహస్తి సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్ మాండ్, ఆర్ అండ్ బి ఎస్ ఈ రాజా నాయక్,ఎస్ ఈ పంచాయతీ రాజ్, ఎస్ ఈ, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారి ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ ఇంచార్జి రాంప్రసాద్, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ అధికారులు భాస్కర్, చైతన్య, భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొట్టంబేడులో డ్రగ్ డిటెక్షన్ పరీక్షలు

**తొట్టంబేడు (శ్రీకాళహస్తి) జూన్ 02 (మనసులో మాట) :**




తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "డ్రగ్స్ పై దండయాత్ర-2.0" కార్యక్రమంలో భాగంగా మంగళవారం తొట్టంబేడు మండలంలోని తాటిపర్తి, రౌతు సూరమాల గ్రామాల సమీపంలోని పరిశ్రమల వద్ద ప్రత్యేక డ్రగ్ అవగాహన, పరీక్షా కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఆదేశాలు, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు సూచనల మేరకు అదనపు ఎస్పీ (క్రైమ్స్) ఆర్ల శ్రీనివాసరావు నేతృత్వంలో, శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టారు. "పరీక్ష చేద్దాం - మత్తును వదిలిద్దాం" నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం లో జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక డ్రగ్ డిటెక్షన్ బస్సు, ఆధునిక గంజాయి గుర్తింపు కిట్ల సహాయంతో డ్రగ్ పరీక్షలు నిర్వహించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు డిఎస్పి నరసింహమూర్తి మాట్లాడుతూ, యువత భవిష్యత్తును దెబ్బతీసే గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం, నిల్వలు, అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మొదటిసారి పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారికి కౌన్సెలింగ్, రిహాబిలిటేషన్ సౌకర్యాలు కల్పిస్తామని, రెండోసారి కూడా పాజిటివ్‌గా తేలితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ఈ కార్యక్రమం లో సీఐ తిమ్మయ్య, ఎస్సై బాలకృష్ణ, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# సాయిబాబా గుడికి పలువురు విరాళాలు..



- **కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు.**

**ధర్మవరం జూన్ 02 (మనసులో మాట)**

పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సాయి నగర్ లో వెలిసిన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయమునకు పలువురు విరాళాలు ఇచ్చి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి కమిటీ అధ్యక్షులు సూర్య ప్రకాష్, ఉపాధ్యక్షులు రాంప్రసాద్, కార్యదర్శి కృష్ణమూర్తి, ఉప కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారి డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి, ఆలయంలో జరిగే వివిధ పండుగ కార్యక్రమాలకు ఎంతోమంది భక్తాదులు దాతలు ముందుకు రావడం మాకెంతో సంతోషాన్ని ఇస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా ధర్మవరం పట్టణానికి చెందిన జె.ఆర్ సిల్క్స్ అధినేత జింక రామాంజనేయులు హనుమాన్ స్వామి కు ప్రతి శనివారము జరిగే కార్యక్రమానికి ప్రసాదము నిమిత్తం ధనవంతుగా 50వేల రూపాయల విరాళాన్ని వారు అందజేశారు. అదేవిధంగా వి. అనురాధ అనే భక్తురాలు ప్రతి నెల అన్నదానం కొరకు 5000 రూపాయలను విరాళంగా ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. తదుపరి కే చిరంజీవి శాశ్వత అన్నదానం కొరకు 50 వేల రూపాయల ఇవ్వడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు వారందరికీ కూడా ఘనంగా సన్మానిస్తూ, వారి పేరిటన ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దాతలకు వారు కృతజ్ఞతలను తెలియజేశారు.

# రీ సర్వేని ఆకస్మికంగా పరిశీలించిన జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్..



- **రైతుల నుంచి ఈ కేవైసీ తప్పనిసరి....**

**చిత్తూరు, జూన్ 2 (మనసులో మాట)**

చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం చార్వా గాని పల్లెలో జరుగుచున్న భూముల రీ సర్వేను చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ యజమానులతో మాట్లాడి గ్రౌండ్ ట్రూ తింగ్ సర్వే జరుగుచున్న పొలం వద్దకే వెళ్లి పరిశీలించారు. భూమి యజమానులకి నోటీసులు ఇచ్చారా అని తనిఖీ చేశారు. రైతులు తమ యొక్క పొలాల గట్లను చూపించి సర్వే చేయించుకోవాలని, నోటీసులు ఇచ్చిన తేదీనే హాజరై తొందరగా సర్వే పూర్తి కావడానికి సహకరించాలని కోరారు. రైతుల నుంచి ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులు ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ గారి వెంట పెనుమూరు మండల తాసిల్దార్ , మండల సర్వేయర్ ,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

## పరిశ్రమల కార్మికులకు గంజాయి గుర్తింపు పరీక్షలు.. అందరికీ నెగెటివ్




**తొట్టంబేడు (శ్రీకాళహస్తి) జూన్ 02 (మనసులో మాట) :**



తొట్టంబేడు మండలంలోని తాడిపత్రి పంచాయతీ పరిధిలో గంజాయి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం పరిశ్రమల కార్మికులకు గంజాయి గుర్తింపు పరీక్షలు నిర్వహించారు. ఖజారియా పరిశ్రమలో 72 మంది, వి ఫామ్ పరిశ్రమలో 20 మంది, గ్రీన్ ప్యానెల్ పరిశ్రమలో 200 మంది కార్మికులు సహా మొత్తం 292 మందికి పరీక్షలు నిర్వహించగా, అందరికీ నెగెటివ్ ఫలితాలు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమం శ్రీకాళహస్తి సబ్ డివిజన్ డీఎస్పీ నరసింహ మూర్తి ఆధ్వర్యంలో జరిగింది. బీఎన్ కండ్రిగ సీఐ తిమ్మయ్య, తొట్టంబేడు ఎస్ఐ బాల కృష్ణతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. గంజాయి సంబంధిత సమాచారం ఉంటే 1972 లేదా 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలను కోరారు.

## కొట్టే భవ్య హర్షిణి స్టోర్ (కే బి ఎస్) ఆధ్వర్యంలో చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ




**రాజంపేట (మనసులో మాట ప్రతినిధి) జూన్ 2:**

నందలూరు మండల కేంద్రంలో జనసేన నాయకుడు, కొట్టే భవ్య హర్షిణి స్టోర్ (కె బి ఎస్) యాజమాని కొట్టే శ్రీహరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చల్లని మంచినీటి చలివేంద్రం విజయవంతంగా 44 రోజులు పూర్తి చేసుకుంది. మండుతున్న ఎండల నేపథ్యంలో ప్రజలకు చల్లని తాగునీరు అందిస్తూ ఈ చలివేంద్రం సేవలందిస్తోంది. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ జనసైనికుడు గురక శివ కుమార్తె గురక చార్విక పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని చలివేంద్రం వద్ద ప్రయాణికులు, ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అలాగే రైల్వే కోడూరు నియోజకవర్గంలోనే కాకుండా రాయలసీమ వ్యాప్తంగా సుపరిచితమైన శ్రీ భగవాన్ ట్రావెల్స్ వారి సహకారంతో చల్లటి మంచినీటిని అందజేస్తూ ప్రజల దాహార్తిని తీర్చడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కొట్టే శ్రీహరి మాట్లాడుతూ, సమాజ సేవే లక్ష్యంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎండల తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హోటల్ శివ, సురేష్, అబ్బిగారి గోపాల్, డాలా, తాటి సుబ్బరాయుడు, మహబూబ్ భాష, రంజిత్, మల్లికార్జున రాజు, దాసరిగడ్డ యూత్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నవచేతన ఏఐ యాప్ పై అవగాహన కల్పించాలి

- క్షేత్రస్థాయిలో సిడిపిఓలు, మరియు సూపర్వైజర్లు అంగన్వాడి కేంద్రాలను తనిఖీలు చేయాలి
- సాంఘిక సమస్యలపై గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించాలి
- నవచేతన' AI యాప్ ద్వారా 0–6 ఏళ్ల పిల్లల స్క్రీనింగ్‌పై శిక్షణా కార్యక్రమం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్






**చిత్తూరు, జూన్ 02 (మనసులో మాట):**

నవచేతన' AI యాప్ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని DRDA కార్యాలయంలోని సమావేశ మందిరంలో. జిల్లా ICDS శాఖ ఆధ్వర్యంలోచిన్నారుల సమగ్ర అభివృద్ధి, ఆరోగ్య స్థితిని మరింత సమర్థవంతంగా అంచనా వేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన AI (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత స్క్రీనింగ్ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని కార్యక్రమం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ICDS PD వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూక్షేత్రస్థాయిలో సిడిపిఓలు, మరియు సూపర్వైజర్లు అంగన్వాడి కేంద్రాలను తనిఖీలు చేయాలి0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో ఎదుగుదల లోపాలు, పోషకాహార స్థితి, అభివృద్ధి మైలురాళ్లు మరియు ఇతర ఆరోగ్య సంబంధిత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమనీ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నిర్వహించే స్క్రీనింగ్ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక యాప్‌తో పాటు ఆన్‌లైన్ ట్రాకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. అంగన్వాడి టీచర్లు, వర్కర్లు, ఈ యాప్ పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. తల్లిదండ్రులకు విషయాన్ని సున్నితంగా, వారికి అర్థమయ్యే రీతిలో వివరించాలని అన్నారు. అనంతరం ICDS PDమాట్లాడుతూ.. నవచేతన' యాప్ - 3 పద్ధతుల ద్వారా స్క్రీనింగ్ అంగన్వాడీ కేంద్రాల ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా "నవచేతన" అనే ప్రత్యేక AI యాప్ సహాయంతో పిల్లల ఆరోగ్య పరిస్థితిని విశ్లేషిస్తారని తెలిపారు. ఇందులో ముఖ్యంగా 3 పద్ధతుల ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధిని అంచనా వేయాలనియన్నారు.

**పిల్లల పరిశీలన:**

యాప్ ద్వారా చిన్నారుల శారీరక, మానసిక స్థితిని నేరుగా పరిశీలించడం, తల్లిదండ్రులు లేదా సంరక్షకులను అడిగే ప్రశ్నల ద్వారా సమాచారాన్ని సేకరించడం చేయాలన్నారు.

**ప్రత్యేక కిట్స్ (Kits) వినియోగం:**

నిర్దేశిత కిట్లను ఉపయోగించి పిల్లల సామర్థ్యాలను పరీక్షించడం జరుగుతుందన్నారు.

**9 దశల వర్గీకరణ – 21 రకాల లోపాల గుర్తింపు:**

ఈ కార్యక్రమం కోసం 06 సంవత్సరాల పిల్లలను 9 విభిన్న దశలుగా విభజించారనీ, వయస్సు ఆధారంగా యాప్‌లో స్వయంచాలకంగా (Generate) ప్రశ్నవళి రూపకల్పన జరుగుతుందన్నారు. దీని ద్వారా పిల్లల్లో ఉండే 21 రకాల వైకల్యాలు మరియు ఎదుగుదల లోపాలను (Disabled Disorders) ప్రారంభ దశలోనే గుర్తించి, అవసరమైన వారికి తక్షణ వైద్య సేవలకు అనుసంధానం (Referral) చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీ చైతన్య, డాక్టర్ బి రాజేష్ కుమార్, సిడిపిఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం చేయడంలో ఎంతో సంతృప్తి

- రజని, రక్తబంధం ట్రస్ట్ అధ్యక్షులు కన్నా వెంకటేష్

**(ధర్మవరం జూన్ 02 మనసులో మాట)**




అన్నదానం చేయటలో ఎంతో సంతృప్తి ఉంటుంది అని రజని, రక్త బంధం ట్రస్ట్ అధ్యక్షులు కన్నా వెంకటేష్, మాజీ కౌన్సిలర్ కేత లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 130 మందికి అల్పాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి దాతలుగా ధర్మారం చెందిన విజయ రాఘవేంద్ర, మాధవి లత, కూతురు సత్యమేఘన వ్యవహరించడం జరిగిందని, వారికి ట్రస్ట్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు దాతగా తాము ఉండడం నిజంగా గర్వించదగ్గ సంతోషించదగ్గ విషయమని విజయ రాఘవేంద్ర తెలిపారు.

మనసులో మాట

## పోలియో చుక్కలపై అవగాహన




**బద్వేలు, మనసులో మాట, జూన్ 2:**
పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల పిల్లాడి వరకు పోలియో చుక్కలు వేయించాలని సబ్ యూనిట్ ఇన్లాసుబ్బరాయుడు పేర్కొన్నారు.మంగళవారం ఒంటిమిట్టప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ భావన డాక్టర్ అరుణ్ జ్యోతి మరియు సిద్ధవటం సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు వీరి ఆధ్వర్యంలో1 ఆశాడే మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఈనెల 28 వ తేదీన పల్స్ పోలియో ప్రోగ్రాం లో వైద్య సిబ్బంది అందరూ పాల్గొని 0 నుండి 5 ఇయర్స్ పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని తెలియపరచడం జరిగింది.అలాగే జూన్ 1 నుండి 30 వరకు మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు నిర్వహించాలని మరియు మలేరియా రహిత సమాజంగా తీర్చిదిద్దాలని వైద్య సిబ్బందికి తెలియజేయడం జరిగింది.ప్రతి గ్రామ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉండే ప్రజలను మలేరియా పై అవగాహన కల్పిస్తూ ఉండాలని తెలియపరిచారు.ఇంటి పరిసరాల ప్రాంతాలలో చుట్టు పక్కల నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలి జ్వరం వచ్చిన వెంటనే వైదధికారి సమక్షంలో రక్త పూత పరీక్షలు నిర్వహించాలని తెలియపరిచారు.మరియు వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే మండల సూపర్వైజర్ మగ ఆరోగ్య కార్యకర్త ద్వారా ఉచితంగా వ్యాధిగ్రస్తులకు ఇంటి దగ్గరే వైద్య చికిత్సలు చేయాలని వైద్య సిబ్బందికి తెలియజేయడం జరిగింది.ప్రతి కుటుంబం దోమలు కుట్టకుండా దోమతెరలలో నిద్రించాలని, నిండు వస్త్రాలు ధరించాలని వేపాకు పొగ వేసుకోవాలని ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే పాటించాలని తెలియపరిచారు.మరియు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలియపరిచారు.ఈ కార్యక్రమములో పీహెచ్ఎన్ వెంకటసుబ్బమ్మ సూపర్వైజర్ భాస్కర్ రెడ్డి మరియు సుజాత హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య సిహెచ్ వోలు ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## తిరుచానూరు వసూంధరా నగర్ లో గ్యాస్ సిలిండర్ పేలి ప్రమాదం



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 2**

గ్యాస్ సిలిండర్ పేలి తీవ్ర అస్తీ నష్టం జరిగిన ఘటన తిరుచానూరు పంచాయతీలో గల వసూంధరా నగర్ లో చోటుచేసుకుంది. గ్యాస్ సిలిండర్ పేలి అగ్నిప్రమాదం జరిగింది ఇంట్లో ఎవరు లేకపొవడంతో ప్రాణ నష్టం జరగలేదు. సొలార్ ప్యానల్ లో మేనేజర్ గా పనిచేస్తున్న శరత్ వేసవి సెలవులు అని నెల రోజులు ఇంట్లో లేరు. షార్ట్ సర్క్యూట్ వల్ల ఫ్రీజ్, గ్యాస్ ఒక్కేసారి పేలడంతో తీవ్ర తీవ్రమైన అగ్నిప్రమాదం వాటిల్లింది ప్రాణనష్టమేమీ లేకపోయినా అస్తీ నష్టం బాగా ఎక్కువగా జరిగింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేశారు. చూట్టప్రక్కల వారు భయాందోళనకు గురియ్యారు. విద్యుత్ డిపార్ట్మెంట్ వారు వారి సిబ్బంది ఫిజు క్యారేజీలు తీసిశారు. మంటలు అదుపు కావడంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలు భయాందోళన నుండి ప్రశాంతంగా ఊపిరి పీల్చుకున్నారు

# తిరుపతి ఈఎస్ఐలో డాక్టర్ పద్మావతి సేవలు అభినందనీయం






- **తిరుపతి ఈ. ఎస్. ఐ లో విజయవంతమైన మహిళ డాక్టర్. కె.పద్మావతి**
- **-మెడికల్ సూపరింటెండెంట్. డాక్టర్. శ్యాంబాబు**
- **స్పెషలిస్ట్ డాక్టర్. పద్మావతి ని ఘనంగా సన్మానించిన ఈ. ఎస్. ఐ. డాక్టర్లు, వైద్య సిబ్బంది**

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 2**

వందలాది మంది మహిళకు పురుడు పోసి వేలాది మంది మహిళలకు వైద్య సేవలు అందించిన డాక్టర్. కె. పద్మావతి తిరుపతి ఈ. ఎస్. ఐ. ఆసుపత్రికి తల్లిలాంటి వారని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎం. శ్యాంబాబు, పలువురు డాక్టర్స్, సిబ్బంది కొనియాడారు. బీమా వైద్య శాఖ లో 26ఏళ్ల పాటు పనిచేసి తిరుపతి ఈ. ఎస్. ఐ. ఆసుపత్రి గైనకాలజీ విభాగపు సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ గా పదవీ విరమణ చేసిన డాక్టర్. కె. పద్మావతిని మంగళవారం స్థానిక ఆర్. సి. రోడ్ లోని ఈ ఎస్. ఐ.ఆసుపత్రి ఆవరణలో సన్మాన సభను ఏర్పాటు చేసి డాక్టర్స్, వైద్య సిబ్బంది పెద్ద ఎత్తున శాలువా లు, పుష్ప గుచ్చాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్. శ్యాంబాబు, ఇతర డాక్టర్స్, సిబ్బంది మాట్లాడుతూ డాక్టర్ పద్మావతి ఎటువంటి అలుపు లేకుండా ఎటువంటి తార తమ్యం లేకుండా అందరితో కలుపుగోలుగా ఎన్నో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు, డెలివరీలు చేసి కొంత కాలం మెడికల్ సూపరింటెండెంట్ గాను పనిచేసి, ఆటు కుటుంబంలోను ఉన్నతంగా వుంటూ పలు అవార్డు లు పొంది,తిరుపతి ఆసుపత్రి లో విజయవంతమైన మహిళగా నిలిచారని పలువురు డాక్టర్స్, సిబ్బంది కొనియాడారు.ఈ కార్యక్రమం లో ఇంచార్జి ఆర్. ఎం. ఓ. డాక్టర్. జి. శివ మహేశ్వర, స్పెషలిస్ట్ డాక్టర్. యు. వెంకయ్య,పూర్వ మెడికల్ సూపరింటెండెంట్ లు కె. బాల శంకర్ రెడ్డి, కె. శ్రీధర్, లే సెక్రటరీ అధికారిణి ఓ. రాధమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్ రాజా రత్న, మెటర్నిటీ ఆసుపత్రి డాక్టర్. నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధికి దోహదపడుతున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 2**



రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐ హెచ్), తిరుపతి ప్రధాన కార్యనిర్వాహక అధికారి విజయవంత్ మాథుర్ మరియు ఆయన బృందం మంగళవారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు, సాధించిన పురోగతి మరియు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను వివరించారు.ఈ సందర్భంగా ఆర్టీఐహెచ్ ప్రతినిధులు మాట్లాడుతూ, సంస్థ ప్రారంభమై ఏడాది కాలం పూర్తి కాకముందే వివిధ కార్యక్రమాల ద్వారా 118 నూతన సంస్థలను (స్టార్టప్‌లు) అనుసంధానం చేసినట్లు తెలిపారు. వీటిలో 28 నూతన సంస్థలు అధికారిక ఇంక్యుబేషన్ ఒప్పందాల దిశగా ముందుకు సాగుతున్నాయని వెల్లడించారు. ఆవిష్కరణల విస్తరణ కార్యక్రమాల ద్వారా 855 మందికి పైగా పారిశ్రామికవేత్తలు, 264 సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు), 728 స్వయం సహాయక సంఘాలను అనుసంధానం చేసినట్లు పేర్కొన్నారు. అలాగే ఇన్నోట్రైబ్ నెట్‌వర్క్ ద్వారా 98 విద్యాసంస్థలు భాగస్వామ్యం కావడానికి ఆసక్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు.విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఐదుగురు యువ ఆవిష్కర్తలకు తొలి విడత ఆర్థిక సహాయాన్ని అందించి, వారి ఆవిష్కరణల నమూనా రూపకల్పనకు తోడ్పాటు అందించినట్లు తెలిపారు. ఆలోచనల పోటీలు, నాయకత్వ శిక్షణలు, మేధోసంపత్తి హక్కులపై అవగాహన కార్యక్రమాలు, ఆవిష్కరణల ప్రోత్సాహక సమావేశాలు నిర్వహిస్తూ యువతకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఆధునిక కేంద్రం ద్వారా ఇంక్యుబేషన్ సౌకర్యాలు, నమూనా అభివృద్ధి ప్రయోగశాల, శిక్షణా గదులు, స్టూడియో, సహకార కార్యాలయాలు మరియు డిజిటల్ సదుపాయాలతో సేవలు అందిస్తున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆవిష్కరణలు, స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించే లక్ష్యంతో కుప్పం మండలంలోని వెండుగంపల్లెలో ఆర్టీఐహెచ్ రూరల్ అవుట్‌పోస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో వేగంగా అభివృద్ధి చెందే నూతన సంస్థలకు మరింత మద్దతు అందించడం, ఆర్థిక వనరుల సమీకరణకు అనుసంధానం చేయడం, కేంద్ర వినియోగాన్ని మరింత విస్తరించడం, అలాగే ఎలక్ట్రానిక్స్, విద్యుత్ వాహనాలు, వ్యవసాయ మరియు ఆహార ఉత్పత్తులు, వైద్య సాంకేతిక రంగాలలో కనీసం రెండు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ, నూతన సంస్థల అభివృద్ధి, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, పరిశ్రమల భాగస్వామ్యం మరియు ఆవిష్కరణల విస్తరణలో ఆర్టీఐ హెచ్ తిరుపతి కీలక పాత్ర పోషిస్తోందని అభినందించారు. యువతలో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించడంలో సంస్థ చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఆదర్శనిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# సూర్యనారాయణ రెడ్డికి కీలక బాధ్యతలు

- -టీడీపీ బూత్ లెవెల్ ఏజెంట్ల నియామక బాధ్యతలు.
- -బద్వేలు నియోజకవర్గ బీఎల్ఏల నియామకానికి లభించిన అధికారిక అనుమతి.
- -ఏపీ ఎన్నికల ప్రధాన అధికారిని ప్రస్తావిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం లేఖ.
- -కార్యకర్తల అభిప్రాయాల మేరకే బూత్ ఏజెంట్ల ఎంపిక ఉంటుందని ప్రకటన.
- -నియోజకవర్గ పరిధిలోని ప్రతి పంచాయతీ, వార్డులో త్వరలో ప్రత్యేక సమావేశాలు
- -పార్టీ బలోపేతానికి విలువైన సూచనలు ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపు.



బద్వేలు , మనసులో మాట, జూన్ 2: కడప జిల్లా బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ఆ పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించే పూర్తి అధికారాలను పార్టీ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డికి అప్పగిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, కడప జిల్లా ఎలక్షన్ ఆఫీసర్, బద్వేలు నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను ప్రస్తావిస్తూ పార్టీ అధిష్టానం ఒక అధికారిక లేఖను విడుదల చేసింది. ఈ కీలక బాధ్యతలు దక్కడంపై మంచూరు సూర్యనారాయణ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా క్షేత్రస్థాయిలో పనిచేస్తానని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి బూత్ పరిధిలో సమర్థులైన వారిని ఏజెంట్లుగా నియమించడానికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లనున్నట్లు ఆయన వెల్లడించారు.

కార్యకర్తల అభీష్టం మేరకే నిర్ణయాలు

ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గంలోని అన్ని బూత్‌లలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను త్వరలోనే స్వయంగా సంప్రదించనున్నట్లు తెలిపారు. అందరితో విస్తృతంగా చర్చించి, కార్యకర్తల పూర్తి అభిప్రాయాల మేరకే అందుకు తగిన, సమర్థులైన వారిని బూత్ లెవెల్ ఏజెంట్స్‌గా నియమించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎక్కడా ఏకపక్ష నిర్ణయాలు ఉండవని, కేవలం క్షేత్రస్థాయి శ్రేణుల అభీష్టానికే మొదటి ప్రాధాన్యత ఉంటుందని వివరించారు.

**ప్రతి వార్డు, పంచాయతీలో సమావేశాలు**

ఈ నియామక ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసేందుకు వీలుగా బద్వేలు నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీతో పాటు, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులోనూ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. స్థానిక కార్యకర్తలతో ముఖాముఖి భేటీలు జరిపి, ఆయా బూత్‌లలో పార్టీ గెలుపునకు అహర్నిశలు శ్రమించే వారికే బాధ్యతలు అప్పగిస్తారు. ఈ సమావేశాల ద్వారా స్థానిక సమస్యలతో పాటు ఎన్నికల వ్యూహాలపై కూడా క్షేత్రస్థాయిలో ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

**కార్యకర్తల సూచనలకు సముచిత గౌరవం**

బద్వేలు నియోజకవర్గంలో ఉన్న ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త కూడా బూత్ ఏజెంట్ల ఎంపికపై తన అమూల్యమైన అభిప్రాయాన్ని, సలహాలను ధైర్యంగా తెలియజేయాలని సూర్యనారాయణ రెడ్డి కోరారు. పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు ఇచ్చే ఎలాంటి సూచనలైనా తాను ఎల్లప్పుడూ గౌరవిస్తానని నర్మగర్భంగా తెలియజేశారు. నియోజకవర్గంలో పార్టీని విజయపథంలో నడిపించడంలో ప్రతి ఒక్కరి పాత్ర అత్యంత కీలకమని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

**క్షేత్రస్థాయి శ్రేణులకు గట్టి భరోసా**

త్వరలోనే తాను స్వయంగా నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తను వ్యక్తిగతంగా కలుస్తానని, పార్టీ పరంగా గానీ, వ్యక్తిగతంగా గానీ ఏ అవసరం వచ్చినా ఎప్పుడైనా తనను నేరుగా కలవచ్చని కార్యకర్తలకు గట్టి భరోసా ఇచ్చారు. నిరంతరం అందుబాటులో ఉంటూ అందరినీ సమన్వయం చేసుకుంటానని చెప్పారు. రాబోయే ఎన్నికల సవాల్‌ను ఎదుర్కొనేందుకు బూత్ స్థాయి నుంచే సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో కార్యకర్తలంతా చురుగ్గా పాల్గొని తగిన సూచనలు చేయాలని పిలుపునిచ్చారు.

# షార్ డైరెక్టర్ గా ముత్తు చెలియన్

**సూళ్లూరుపేట ( మనసులో మాట ) జూన్ 02:**



ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని శ్రీహరికోటలో ఉన్న సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్) డైరెక్టర్‌గా ముత్తు చెలియన్ నియమితులయ్యారు. చెన్నై సమీపంలోని ఆరణి ప్రాంతానికి చెందిన ఆయన 1991లో ఇంజనీర్‌గా తన సేవలను ప్రారంభించి, క్రమంగా వివిధ కీలక బాధ్యతలను నిర్వహిస్తూ ఉన్నత స్థాయికి చేరుకున్నారు. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా అంతరిక్ష రంగంలో విశిష్ట సేవలు అందించిన ఆయనకు ఈ పదవి లభించడం గర్వకారణంగా నిలిచింది. షార్ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో షార్ మరిన్ని విజయాలను సాధించాలని వారు ఆకాంక్షించారు.

# వైసీపీకి డీఎస్సీ గురించి మాట్లాడే నైతిక హక్కే లేదు

- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఘాటు విమర్శలు

**శ్రీకాళహస్తి జూన్ 02 (మనసులో మాట) :**



మెగా డీఎస్సీ నియామకాలపై వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ఆరోపణలు, దుష్ప్రచారాలను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క మెగా డీఎస్సీ కూడా నిర్వహించకుండా, "జాబ్ క్యాలెండర్" పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసిన నాయకులు నేడు డీఎస్సీపై మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం మెగా డీఎస్సీపైనే చేశారని గుర్తుచేశారు. కేవలం 148 రోజుల్లోనే 15,941 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.మెగా డీఎస్సీ ప్రక్రియను అడ్డుకునేందుకు జగన్ రెడ్డి అండ్ కో ప్రోత్సాహంతో 241 వరకు కోర్టు కేసులు వేయించినప్పటికీ, ప్రభుత్వం ఎక్కడా వెనక్కి తగ్గకుండా పూర్తి పారదర్శకంగా, చట్టబద్ధంగా నియామకాలను పూర్తి చేసిందన్నారు. దేశంలోనే అత్యంత విశ్వసనీయమైన సంస్థ TCS iON ఆధ్వర్యంలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (CBT) విధానంలో అత్యంత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడంతో కోర్టులు సైతం నియామకాలపై ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని చెప్పారు. అభ్యర్థుల మెరిట్ జాబితాలు, ర్యాంకులు, రిజర్వేషన్ల అమలు, ఎంపిక ప్రక్రియకు సంబంధించిన అన్ని వివరాలను బహిరంగంగా వెబ్‌సైట్‌లో ఉంచి పూర్తి పారదర్శకత పాటించామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, మహిళలు, దివ్యాంగుల రిజర్వేషన్ల అమలులో కూడా ప్రభుత్వం అత్యంత నిబద్ధతతో వ్యవహరించిందన్నారు. అయితే ప్రస్తుతం కడప జిల్లాలో వైసీపీ నేతలు రవీంద్రనాథ్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ఆదిత్య రెడ్డి తదితరులు డీఎస్సీ పేరుతో దొంగ ధర్నాలు, రాజకీయ డ్రామాలకు తెరలేపడం వారి నిరాశకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. తమ పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసం నిరుద్యోగ యువత పేరును వాడుకుంటూ మరోసారి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.గతంలో ఉద్యోగాలు ఇవ్వలేకపోయిన వైసీపీ నాయకులు ఇప్పుడు ఉద్యోగాలు పొందిన యువత తరఫున మాట్లాడుతున్నట్లు నటించడం ప్రజలను మోసం చేసే మరో నాటకమని అన్నారు. నిరుద్యోగుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం, ఉపాధ్యాయులను రెచ్చగొట్టడం, అసత్య ప్రచారాలతో గందరగోళం సృష్టించడం వెంటనే మానుకోవాలని హెచ్చరించారు

# ధ్వజారెడ్డి 'సొంత' పింఛన్ల పంపిణీకి ప్రజల జేజేలు:

- వెంకటయ్యకు ఆర్థిక భరోసా

**రైల్వేకోడూరు, జూన్ 2 (మనసులో మాట):**



నిరుపేదలకు, వృద్ధులకు అండగా నిలుస్తూ సమాజ సేవలో తనదైన ముద్ర వేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ) రామిరెడ్డి ధ్వజారెడ్డి అందిస్తున్న సొంత పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం కూడా నిరంతరాయంగా కొనసాగింది. స్థానిక అరుంధతీవాడకు చెందిన కోదూరు వెంకటయ్యకు ఈ రోజు ధ్వజారెడ్డి పింఛన్ సొమ్మును అందజేశారు. సమాజంలో అణగారిన వర్గాలకు తోడుగా నిలవాలనే ఉన్నత ఆశయంతో ధ్వజారెడ్డి గత కొన్ని నెలలుగా తన సొంత నిధుల నుంచి ప్రతి నెలా రూ. 4,000 ఆర్థిక సాయాన్ని పింఛన్ రూపంలో అందజేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ప్రభుత్వ పథకాలతో నిమిత్తం లేకుండా, ఒక బాధ్యతగల ప్రజాప్రతినిధిగా క్షేత్రస్థాయిలో ధ్వజారెడ్డి చేపడుతున్న ఇటువంటి సేవా కార్యక్రమాల పట్ల స్థానిక ప్రజల నుండి పెద్ద ఎత్తున ప్రశంసల వెల్లువ కురుస్తోంది. పదవుల్లో ఉన్నా లేకపోయినా ప్రజల కష్టాలను గుర్తించి, తన సొంత సంపాదనను పేదల కోసం ఖర్చు చేయడం ధ్వజారెడ్డికే చెల్లిందని పలువురు కొనియాడారు. కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న ధ్వజారెడ్డి సేవా దృక్పథం నేటి రాజకీయాల్లో అందరికీ ఆదర్శనీయమని స్థానికులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

# జేఈఈ అడ్వాన్స్ లో సత్తా చాటిన ధర్మవరం విద్యార్థి

- ఆల్ ఇండియాలో 2653 ర్యాంకు సాధించిన విజయ్ సాహుల్

**ధర్మవరం జూన్ 02 (మనసులో మాట)**



ఇటీవల ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాలలో ధర్మవరం పట్టణానికి చెందిన విజయ్ సాహుల్ ఆల్ ఇండియాలో 2653వ ర్యాంకు సాధించి సత్తా చాటారు. ధర్మవరం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ కు చెందిన సన్ కంప్యూటర్ వ్యవస్థాపకులు సూర్యనారాయణ, సునీతల కుమారుడు విజయ్ సాహుల్ విజయవాడలోని నారాయణ కాలేజీలో ప్రత్యేక శిక్షణ పొందినట్లు తల్లిదండ్రులు తెలిపారు. దీంతో జేఈఈ మెయిన్స్ కోసం ప్రత్యేక శిక్షణతో పాటు ప్రతిరోజు 8 గంటల పాటు జేఈఈ మెయిన్స్ కోసం కష్టపడడం జరిగిందని విద్యార్థి విజయ్ సాహుల్ తెలిపారు. దీంతో విద్యార్థి విజయ సాహుల్ ను తల్లిదండ్రులతోపాటు, పలువురు శ్రేయోభిలాషులు స్నేహితులు ప్రత్యేకంగా అభినందించారు.

---

# భక్తుల సహాయ సహకారములతోనే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం

- శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ

**ధర్మవరం జూన్ 02 (మనసులో మాట)**



భక్తుల సహాయ సహకారములతోనే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు వచ్చే భక్తాదులు తమ వంతుగా 100 రూపాయల నుంచి ఆపై వరకు ఇచ్చిన నగదుకు తాము రసీదులను కూడా ఇస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు నూరు మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. మరికొన్ని సేవా కార్యక్రమాలను కూడా త్వరలో చేపడతామని తెలిపారు. ప్రతి శనివారం వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలతో పాటు ఆలయ ఆవరణములో పల్లకి సేవను కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలకు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు ఆగుతున్నారని తెలిపారు. ప్రతి విరాళానికి రసీదు తప్పనిసరిగా ఆలయ కమిటీ ద్వారా ఇస్తున్నామని వారు స్పష్టం చేశారు.

---

## శ్రీకాళహస్తి దేవస్థానం గోశాలలో బయోగ్యాస్ ఏర్పాట్లపై అధ్యయనం



**శ్రీకాళహస్తి జూన్ 02 (మనసులో మాట)**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం గోశాలలో బయోగ్యాస్ యూనిట్ ఏర్పాట్ల సాధ్యాసాధ్యాలపై సీఎస్ఐఆర్ ప్రతినిధులు డాక్టర్ చంద్రశేఖర్, పి. రాజేష్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ హెచ్ఆర్డీ కన్సల్టెంట్లు మహేష్, రాజా మంగళవారం పరిశీలించారు.గోశాలలో ఉత్పత్తి అయ్యే పేడ, ఇతర వ్యర్థాలను వినియోగించి బయోగ్యాస్ ఉత్పత్తి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంధన పొదుపు లక్ష్యాలను సాధించే అవకాశాలను అధ్యయనం చేయనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసరాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డి, ఏఈఈ శోభారాణి, హార్టికల్చరిస్ట్ శివకుమార్, గోశాల సిబ్బంది పాల్గొన్నారు.

# హనుమంత వాహనంపై కల్యాణ వేంకటేశ్వరుని అభయహస్తం





- భక్తి, శక్తి, శరణాగతికి ప్రతీకగా దివ్యమంగళ విహారం
- చెక్కభజనలు, కోలాటాలతో మారుమోగిన నారాయణవనం
- గోవింద నామస్మరణతో పరవశించిన భక్తజనం

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 2**

నారాయణవనంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన మంగళవారం ఉదయం హనుమంత వాహనసేవ అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం 7.30 గంటలకు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు హనుమంత వాహనంపై దివ్యమంగళ స్వరూపంతో భక్తులకు దర్శనమిచ్చి అభయప్రదానం చేశారు. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ భక్తిరసపూరితంగా సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పిస్తూ గోవింద నామస్మరణలతో స్వామివారిని దర్శించుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.

**హనుమత్సేవా మహిమను చాటిన స్వామివారు**

త్రేతాయుగంలో శ్రీరామచంద్రునికి పరమభక్తుడిగా నిలిచిన ఆంజనేయ స్వామి భక్తి, శక్తి, ధైర్యం, శరణాగతికి ప్రతీకగా పురాణాల్లో వర్ణించబడ్డాడు. బుద్ధి, బలం, ఆరోగ్యం, నిర్భయత్వం, వాక్పటిమ హనుమత్స్మరణ ద్వారా సిద్ధిస్తాయని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో హనుమంత వాహనంపై విహరించిన స్వామివారు భక్తులకు శరణాగతి మహిమను చాటిచెప్పారు.

**వైభవంగా స్నపన తిరుమంజనం**

అనంతరం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ స్వామివారికి స్నపన తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకాలు నిర్వహించి విశేష పూజలు సమర్పించారు.

**సాయంత్రం వసంతోత్సవం – రాత్రి గజవాహన సేవ**

మధ్యాహ్నం 4 గంటలకు వసంతోత్సవం నిర్వహించనున్నారు. అనంతరం స్వామివారు బంగారు తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీ నాగరాజు, శ్రీ చెంగల్‌రాయులు, ఆలయ అర్చకులు, అధికారులు, శ్రీవారి సేవకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# బైండ్ ఓవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి 50 వేల జరిమానా

- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు: సీఐ రెడ్డప్ప

**ధర్మవరం, జూన్ 02 (మనసులో మాట)**



బైండ్ ఓవర్ షరతులను ఉల్లంఘించిన వ్యక్తిపై మండల కార్యనిర్వాహక మేజిస్ట్రేట్, తహసీల్దార్ చర్యలు తీసుకుంటూ రూ.50 వేల జరిమానా విధించినట్లు ధర్మవరం టూ టౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు.జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై చట్టపరమైన పర్యవేక్షణ కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో పసల మనోజ్ కుమార్ (తండ్రి: పి. వెంకటేష్) గతంలో శాంతియుత ప్రవర్తన కొనసాగించాలని ఒక సంవత్సరం కాలపరిమితితో రూ.1 లక్ష విలువైన బాండ్‌ను 2025 నవంబర్ 7న అమలు చేసినట్లు తెలిపారు.అయితే బాండ్ అమలులో ఉన్న సమయంలోనే ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 218/2025 కేసులో అతని ప్రమేయం ఉన్నట్లు పోలీసుల నివేదికలో తేలిందన్నారు. దీంతో భారతీయ నాగరిక భద్రతా సంహిత (బీఎన్ఎస్ఎస్)2023 సెక్షన్ 122(1)(బి) ప్రకారం నోటీసులు జారీ చేసి వివరణ కోరినట్లు వెల్లడించారు.విచారణ సందర్భంగా తన కుటుంబ పోషణకు రోజువారీ కూలీపై ఆధారపడుతున్నానని, భవిష్యత్తులో ఎలాంటి నేర కార్యకలాపాలకు పాల్పడనని హామీ ఇస్తూ జరిమానా మొత్తాన్ని తగ్గించాలని మనోజ్ కుమార్ అభ్యర్థించాడు. దీనిపై మండల కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ సానుకూలంగా స్పందించి, తొలుత నిర్ణయించిన రూ.1 లక్ష జరిమానాను రూ.50 వేలకు తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.అనంతరం పసల మనోజ్ కుమార్ 2026 మే 30న చలాన్ నంబర్ 11076843432026 ద్వారా రూ.50 వేల జరిమానాను ప్రభుత్వ ఖజానాలో జమ చేసినట్లు అధికారులు తెలిపారు. ఇకపై మరో ఏడాది పాటు సత్ప్రవర్తన పాటిస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించకుండా ఉండేలా అతని నుంచి తాజా బాండ్‌ను అమలు చేయాలని ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులకు మండల కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీ చేశారు.బైండ్ ఓవర్‌లో ఉన్న వ్యక్తులు గొడవలు, అసాంఘిక కార్యకలాపాలు లేదా ఇతర నేరాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని సీఐ రెడ్డప్ప హెచ్చరించారు. బైండ్ ఓవర్ నిబంధనలను నిర్లక్ష్యం చేసే వారికి ఈ చర్య గుణపాఠంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రతి ఓటు కీలకమే – కిలివేటి సంజీవయ్య

- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) పై బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన సదస్సు

**సూళ్లూరుపేట, జూన్ 2 (మనసులో మాట)**



నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్లకు (BLA) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి , తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమానికి ముందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి కి, MP గురుమూర్తి కి పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ అత్యంత కీలకమైందని, ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను ధృవీకరించుకుని ఓటును భద్రపరచుకోవాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన ఉండాలి. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా తొలగించబడకుండా కాపాడుకోవాలి. ఓటర్ల జాబితాలో అక్రమాలు, అవకతవకలకు అవకాశం ఇవ్వకూడదు. ప్రతి కార్యకర్త తన పరిధిలోని ఓటర్ల వివరాలను పరిశీలించాలి. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన హక్కు అని ,పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి ఓటర్ల హక్కులను కాపాడాలన్నారు. కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి బూత్‌లో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలి. అర్హత కలిగిన మన ఓటర్లందరికీ ఎన్యూమరేషన్ ఫారాలు అందేలా చూడాలి. గ్రామ, వార్డు స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఓటర్ల నమోదు ప్రక్రియను పర్యవేక్షిస్తాం. ఓటు తొలగింపులు, మార్పులు లేదా ఇతర సమస్యలు ఎదురైతే వెంటనే పార్టీ నాయకుల దృష్టికి తీసుకురావాలి. కార్యకర్తలు వచ్చే నెల రోజుల పాటు అప్రమత్తంగా ఉండి ప్రతి ఓటును కాపాడే బాధ్యత తీసుకోవాలి. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి ఓటర్ల జాబితాను పరిరక్షించాలి.ప్రజల హక్కులను కాపాడడంలో వైఎస్సార్సీపీ ఎల్లప్పుడూ ముందుంటుం,ప్రతి ఓటు కీలకమైనదే,ఒక్క ఓటును కూడా నిర్లక్ష్యం చేయవద్దు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూల స్తంభం.ప్రతి ఓటరు తమ ఓటు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.SIR ప్రక్రియలో ప్రతి కుటుంబాన్ని కలిసి అవగాహన కల్పించాలి, అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా తొలగించకుండా జాగ్రత్త పడాలి. బూత్ లెవల్ ఏజెంట్లు పార్టీకి వెన్నెముకలా పనిచేయాలి. కార్యకర్తల కృషితోనే ఓటర్ల జాబితా పరిరక్షణ సాధ్యమవుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల అధ్యక్షులు, రెండు మున్సిపాలిటీ అధ్యక్షులు, వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# టీటీడీ విద్యాసంస్థల్లో ప్రవేశాలకు పటిష్ట చర్యలు

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 2**



విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనే సంకల్పంతో టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 33 విద్యాసంస్థల్లో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని టీటీడీ జేఈవో (వైద్యం, విద్య) డాక్టర్ ఎ.శరత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అలిపిరిలోని ఎస్వీబీసీ కార్యాలయం నుండి టీటీడీ డీఈవో శ్రీ వెంకటసునీల్‌తో కలిసి కళాశాలల ప్రిన్సిపల్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.

**విద్యా వికాసమే సమాజ వికాసానికి పునాది**

ఈ సందర్భంగా జేఈవో డాక్టర్ ఎ.శరత్ మాట్లాడుతూ, ఆలయాల నిర్వహణతో పాటు విద్యా రంగానికీ సమాన ప్రాధాన్యతనిస్తూ టీటీడీ ఏడు దశాబ్దాలుగా విశిష్ట సేవలు అందిస్తోందన్నారు. తిరుపతితో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్యాసంస్థలను విజయవంతంగా నిర్వహిస్తూ వేలాది మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతోందని పేర్కొన్నారు. విద్య ద్వారా యువతలో ఉపాధి అవకాశాలతో పాటు సామాజిక బాధ్యత, నైతిక విలువలు, ఉత్తమ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతాయని వివరించారు.

**విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం**

టీటీడీ విద్యాసంస్థల్లో ప్రవేశాల ప్రక్రియను మెరిట్, పారదర్శకత, జవాబుదారీతనం అనే మూడు ప్రధాన సూత్రాల ఆధారంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని జేఈవో తెలిపారు.

**ప్రతి విద్యాసంస్థలో అడ్మిషన్ కమిటీ - హెల్ప్‌డెస్క్‌లు**

అడ్మిషన్ల నిర్వహణ కోసం ప్రతి విద్యాసంస్థలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించేందుకు హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రవేశాల ప్రక్రియ పూర్తిగా మెరిట్ ఆధారంగా, పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు.

**ఆన్‌లైన్ ఫీజులు – స్పాట్ అడ్మిషన్లకు ప్రాధాన్యం**

కోర్సుల వారీగా సీట్ల లభ్యత, ఖాళీల భర్తీ, స్పాట్ అడ్మిషన్ల నిర్వహణ వంటి అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. అడ్మిషన్ ఫీజులను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే స్వీకరించాలని, విద్యార్థుల సౌకర్యార్థం అవసరమైన సూచిక బోర్డులు, సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**ప్రత్యేక విద్యాసంస్థలకు విస్తృత ప్రచారం**

శ్రీ వేంకటేశ్వర శిల్పకళాశాల, బాలమందిరం, బధిరుల పాఠశాల తదితర ప్రత్యేక విద్యాసంస్థల అడ్మిషన్లకు సంబంధించిన సమాచారాన్ని ప్రకటనలు, ఫ్లెక్సీలు, డిజిటల్ మరియు సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసి ప్రతి విద్యార్థికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో టీటీడీ డీఈవో శ్రీ వెంకటసునీల్ పాల్గొనగా, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

---

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి




**మనసులోమాట (రాపూరు) జూన్ 02 :**

ఇటీవల కేంద్ర ప్రభుత్వం నాలుగుసార్లు పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ రైతుకూలీ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం పట్టణంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు, ముందుగా స్థానిక బజారు వీధిలో కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సునీత మాట్లాడుతూ కేంద్రంలోని పాలకులు అమెరికా లొంగుబాటు విధానాలను అనుసరిస్తుండడం వల్లే దేశ ప్రజలపై ఆర్థిక భారం పడుతోందన్నారు. మనకు చౌకగా చమురు సరఫరా చేసే ఇరాన్, రష్యా దేశాల నుండి దిగుమతులు చేసుకోకూడదని అమెరికా ఆంక్షలు విధిస్తే, కేంద్ర ప్రభుత్వం దానికి తలొగ్గిందని, ఫలితంగా అమెరికా నుండి మనం అధిక ధరలకు చమురును కొనుగోలు చేయాల్సి వస్తోందని తెలిపారు. పెరిగిన ఆయిల్, నిత్యావసర సరుకుల ధరలకు వ్యతిరేకంగా ప్రజలందరూ సంఘటితంగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు.

---

# నక్కల కాలువ వంతెన దుస్థితిపై కాంగ్రెస్ ఆందోళన



- తక్షణ మరమ్మతులకు డిమాండ్

**శ్రీకాళహస్తి జూన్ 02 (మనసులో మాట) :**

శ్రీకాళహస్తి పట్టణంలోని 29వ వార్డులో ఉన్న నక్కల కాలువ వంతెన దెబ్బతిన్న పరిస్థితిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సరం నిర్మించిన మురుగు కాలువ కారణంగా వర్షాకాలంలో మట్టి కోతకు గురై, నవంబర్ నెలలో వంతెనకు సంబంధించిన రిటర్నింగ్ వాల్ పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ప్రస్తుతం వంతెన కూడా కూలిపోయే స్థితికి చేరుకుందని పేర్కొన్నారు. ఈ సమస్యపై పలు ప్రభుత్వ శాఖలకు పలుమార్లు విన్నవించినప్పటికీ స్పందన లేకపోయిందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. అనంతరం పురపాలక శాఖ కమిషనర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి దెబ్బతిన్న వంతెన వద్ద త్వరలోనే నివారణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ మార్గం ద్వారా ప్రతిరోజూ వేలాది మంది భక్తులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం దర్శనానికి వెళ్తున్నందున ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే మరమ్మతులు చేపట్టి వంతెనకు మరింత నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తలపా దామోదరం రెడ్డి, సురేంద్ర రెడ్డి, రాహుల్ రాయల్, ఆంటోనీ, మురళి రెడ్డి, జోసెఫ్, కృష్ణసాయి, నాగరాజు, మహేష్, మాస్ తదితరులు పాల్గొన్నారు.

మనసులోమాట

# కంపోస్ట్ యార్డ్ అభివృద్ధి పనుల పరిశీలిం-చిన మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్



**శ్రీకాళహస్తి జూన్ 02 (మనసులో మాట) :**

శ్రీకాళహస్తి పురపాలక సంఘ కమిషనర్ భవాని ప్రసాద్, డీఈ, ఏఈలతో కలిసి కంపోస్ట్ యార్డ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ గది నిర్మాణం మరియు ఆర్చి ఏర్పాటు పనుల పురోగతిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పనుల నాణ్యత, నిర్మాణ పురోగతిపై అధికారులు సమీక్ష నిర్వహించి, మిగిలి ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచనలు చేశారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టి, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే అవసరమైన మెరుగుదలలపై పలు సూచనలు చేశారు.

# చంద్రబాబు వెన్నుపోటు పాలనపై పోరు బాట పోస్టర్ ఆవిష్కరణ



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 2**

తిరుపతిలో రెండేళ్ల చంద్రబాబు వెన్నుపోటు పాలనపై "పోరు బాట" పోస్టర్‌ను ఉమ్మడి తిరుపతి-చిత్తూరు జిల్లాల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డి గారు, తిరుపతి వైఎస్సార్సీపీ ఇన్‌చార్జ్ భూమన అభినయ్ రెడ్డి గారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి గారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో 149 మోసపూరిత హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రెండేళ్లు గడిచినా వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.ఈ నెల 4వ తేదీ నుండి 12వ తేదీ వరకు చంద్రబాబు ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తూ వైఎస్సార్సీపీ



ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, మాజీ మేయర్ డాక్టర్ శిరీష, వైఎస్సార్సీపీ టౌన్ అధ్యక్షుడు మల్లం రవిచంద్ర రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంధన పొదుపు ఒక బూటకం - పాలకులు ఆడుతున్న నాటకం

- మోడీ లొంగుబాటు విధానాలతోనే ఆకాశాన్నంటుతున్న ధరలు!



**వెంకటగిరి జూన్ 2 (మనసులో మాట):**

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా జరిగింది. పాత బస్టాండ్ సెంటర్లో రైతు కూలీ సంఘం కార్యకర్తలు, ఆటో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగారైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివి రమణయ్య మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వచ్చిన ఒక నెల రోజుల్లోనే నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్, సీఎన్జీ, కమర్షియల్ గ్యాస్ ధరలు పెంచారని దీంతో అన్ని నిత్యావసర ధరలు, రసాయనిక ఎరువుల ధరలు ఆకాశాన్నంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. మనం 85 శాతం ముడిచమురును ఇప్పటివరకు ఇరాన్, రష్యా నుంచి తక్కువ రేట్లకు దిగుమతి చేసుకుంటుండగా అమెరికా ఆంక్షలు విధించిందన్నారు. భారత పాలకులు అమెరికా ఆంక్షలకు తలొగ్గి ఇరాన్, రష్యాలనుంచి కొనకుండా ఆపేశారన్నారు. నేడు అమెరికా నుంచి అధిక ధరకు కొనుగోలు చేయడం వల్లనే ఆయిల్ ధరలు పెంచారన్నారు. దీంతో మోడీ మనదేశంలో కూడా పెట్రోల్, డీజిల్ పై పది రూపాయలు వరకు పెంచారన్నారు.ఇండ్లలో వాడే గ్యాస్ బండ ధరను 60 రూపాయల చొప్పున పెంచారు. ఒక కమర్షియల్ సిలిండర్ పైన 1300 రూపాయలు పెంచడంతో 3251కి చేరిందన్నారు. దీంతో హోటల్ రేట్లు అన్ని పెంచాల్సి వచ్చింది అన్నారు. ఆయిల్ ధర పెరుగుదలతో రసాయనకు ఎరువులు ధరలు పెరగడంతో ఒక ఎకరాకి 6 నుంచి 7వేల రూపాయలు అదనంగా పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు. మన కృష్ణాగోదావరి బేసిన్ లో ఉన్న ముడిచమురు రిలయన్స్ కంపెనీకి కట్టబెట్టడంతో గుజరాత్ లో శుద్ధి చేసి ఎక్కువ ధరలకు విదేశాలకు అమ్ముకొని లాభపడుతుందన్నారు. దేశంలో కార్పొరేట్లను, అమెరికా కంపెనీలను లాభపరచడానికే మోడీ అనుసరిస్తున్న విధానాలు తోడ్పడుతున్నాయన్నారు. స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర కమిటీ సభ్యులు కె.అజిత మాట్లాడుతూ భారత పాలకులు పెంచిన ఆయిల్ ధరల వల్ల నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోయి సామాన్యులపై భారం పడిందని తెలుపుతూ మోడీ లొంగుబాటు విధానాలను దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి జి.కృష్ణారెడ్డి, ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం నాయకులు డి. భాస్కర్, ఆటో కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

# తిరుమలలో ఆహార విక్రేతలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)జూన్ 2**



తిరుమలలో ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాలపై ఆహార విక్రేతలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జూన్ 2 నుండి 4వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం తొలి రోజు మంగళవారం ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి టీటీడీ అదనపు ఈవో శ్రీ వెంకయ్య చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే డిప్యూటీ ఈవో (హెల్త్) శ్రీ సోమ నారాయణ, ఫుడ్ ల్యాబొరేటరీ క్వాలిటీ మేనేజర్ శ్రీ లక్ష్మీనారాయణ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధారాణి, డిజిగ్నేటెడ్ ఆఫీసర్ శ్రీ జి. వెంకటేశ్వరరావు, తిరుమల ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీ ఆర్. జగదీష్, ఎఫ్ఎస్ఎస్ఏఐ సిబ్బంది శ్రీ ఎన్. మద్దులేటి తదితరులు పాల్గొన్నారు. నెస్లే ఇండియా తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) కార్యక్రమంలో భాగంగా, టీటీడీ పరిపాలన, నాస్వీ (NASVI), ఎఫ్ఎస్ఎస్ఏఐ శాఖల సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా అదనపు ఈవో శ్రీ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ, తిరుమలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడంలో ఆహార విక్రేతల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాలను పాటించడం ద్వారా భక్తుల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని చెప్పారు. పరిశుభ్రత, ఆహార భద్రత నియమాలను నిరంతరం అమలు చేయడానికి శిక్షణతో పాటు నిరంతర పర్యవేక్షణ కూడా అవసరమని సూచించారు. అందరూ కలిసి పనిచేస్తే సురక్షిత ఆహారాన్ని అందించడంలో తిరుమలను దేశానికి ఆదర్శంగా నిలపవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సహకరించిన నెస్లే ఇండియా కార్పొరేట్ అఫైర్స్ విభాగాధిపతి శ్రీ నారాయణ రామమూర్తి, కార్పొరేట్ అఫైర్స్ మేనేజర్ శ్రీ వసీమ్‌తో పాటు ఎఫ్ఎస్ఎస్ఏఐ బృందానికి టీటీడీ పరిపాలన కృతజ్ఞతలు తెలిపింది. అలాగే జూన్ 4వ తేదీ వరకు కొనసాగనున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని తిరుమలలోని అన్ని ఆహార విక్రేతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించింది. ఈ కార్యక్రమంలో మొత్తం 120 మంది ఆహార విక్రేతలు పాల్గొన్నారు.

మనసులోమాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఆదర్శం.. సంచలన తెలుగు దిన పత్రిక



# మధ్యాహ్న భోజనం విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలి

**రేపల్లె జూన్2మనసులోమాట**

ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పరిశుభ్రంగా తయారుచేసి అందించాలని మండల విద్యాశాఖ అధికారి కే సురేష్ అన్నారు మంగళవారం స్థానిక ఆంధ్ర రత్న మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన తయారు చేసే వంటగాళ్ళు కు సహాయకులకు అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం Ajun మరియు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం తయారు చేసే వంటగాళ్ళు పరిశుభ్రమైన ఆహారం తయారుచేసి విలువలతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు కే రత్నాకర్ సి ఆర్పీలు పాల్గొన్నారు



# మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు

**రాజుపాలెం, జూన్ 2 మనసులో మాట**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు ప్రతి సంవత్సరం జూన్ 1వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు సందర్భంగా మంగళవారం మలేరియా వ్యతిరేక ప్రతిజ్ఞ, మలేరియా వ్యాధిపై అవగాహన ర్యాలీ కార్యక్రమంమము రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది చే రాజుపాలెం గ్రామ వీధుల్లో దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, చేతులు పరిశుభ్రముగా ఉంచుకోవాలని, పరిసరాలు పరిశుభ్రముగా ఉంచుకోవాలని స్లొగన్స్ తో ర్యాలీ నిర్వహించడం జరిగినది అని డాక్టర్ రవిపాల్ తెలియచేసినారు.జూన్ నుంచి వర్షాకాలం ప్రారంభమయ్యే ఈ సమయంలో దోమల పెరుగుదల ఎక్కువగా ఉంటాయి కనుక మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి కీటక జనిత వ్యాధుల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని డాక్టర్ రవి పాల్ తెలియచేసినారు.ప్రజల భాగస్వామ్యంతోనే మలేరియా నిర్మూలన సాధ్యమని, తరచుగా జ్వరం రావడం, తలనొప్పి, ఒళు నొప్పులు, అధిక చెమటలు, బలహీనత, నీరసం మలేరియా లక్షణాలు ఉంటే వెంటనే ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్షలు చేసికొవాలని తెలియచేసినారు. జ్వరం వచ్చిన వెంటనే సమీపంలోని అశా కార్యకర్తనుగాని ఆరోగ్య కార్యకర్తను సంప్రదించి రక్త పరీక్ష చేయించు కోవాలన్నారు. ప్రతి శుక్రవారం విధిగా ఫ్రైడే డ్రైడే పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జీవన రావు, హెల్త్ విజిటర్ ఉషారాణి, హెల్త్ అసిస్టెంట్ షరీఫ్, ఎమ్.ఎల్.ఎచ్.పి., మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# నేడు విజ్ఞాన్స్ వర్సిటీలో "గూగుల్ ఏఐ ల్యాబ్" ప్రారంభోత్సవం

**చేబ్రోలు జూన్ 2 (మనసులో మాట )::**

గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, జెమిని ఎంటర్‌ప్రైజ్ ఫర్ ఎడ్యుకేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన "గూగుల్ ఏఐ ల్యాబ్" ను నేడు ప్రారంభిస్తున్నట్లు వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు.

గూగుల్ ఏఐ ల్యాబ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన వెల్లడించారు. విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలు, పరిశోధనా సామర్థ్యాలు, సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి, పరిశ్రమలతో అనుసంధానం పెంపొందించడమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

గూగుల్ ఏఐ ల్యాబ్‌ను ప్రారంభించేందుకు గూగుల్ క్లౌడ్ పబ్లిక్ సెక్టార్-ఎడ్‌టెక్ అండ్ మిడ్‌మార్కెట్ కంట్రీ డైరెక్టర్ ఆశిష్ వట్టల్, గూగుల్ క్లౌడ్ ఎడ్యుకేషన్-ఎడ్‌టెక్ ఇండియా హెడ్ వైభవ్ కుమార్, గూగుల్ క్లౌడ్ ఎడ్యుకేషన్ రీజినల్ హెడ్ నవిషా ప్రభాకర్, గూగుల్ క్లౌడ్ సొల్యూషన్ ఆర్కిటెక్ట్ ప్రతిక్షా ఆనంద్, గూగుల్ భాగస్వామ్య సంస్థ హెనోటిక్ గ్రూప్ సీఈవో బి. మల్లేశు తదితరులు హాజరుకానున్నారని తెలిపారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), డేటా సైన్స్, జనరేటివ్ ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల్లో విద్యార్థులు ప్రత్యక్ష అనుభవాన్ని పొందేందుకు ఈ ల్యాబ్ ఎంతో ఉపయోగపడనుందని తెలిపారు. గూగుల్ ఏఐ ల్యాబ్ ద్వారా విద్యార్థులు అత్యాధునిక ఏఐ టూల్స్, గూగుల్ క్లౌడ్ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాలు, పరిశ్రమల్లో వినియోగిస్తున్న ఆధునిక పరిష్కారాలపై ప్రాయోగిక అవగాహన పొందే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ ల్యాబ్ విద్యార్థులకు ఏఐ- డ్రివెన్ లెర్నింగ్ ద్వారా అత్యాధునిక సాంకేతిక సాధనాలను ప్రత్యక్షంగా ఉపయోగించే అవకాశాన్ని కల్పించనుంది. అలాగే రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు వాస్తవ జీవిత సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేసేలా ప్రోత్సహించనుంది. ఇండస్ట్రీ కొలాబరేషన్‌లో భాగంగా గూగుల్ క్లౌడ్ మరియు జెమిని సొల్యూషన్స్ సహకారంతో పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణ, ప్రాజెక్టులు, పరిశోధన అవకాశాలు లభించనున్నాయి. అదేవిధంగా ఫ్యూచర్ రెడీ స్కిల్స్ అభివృద్ధి ద్వారా కృత్రిమ మేధస్సు ఆధారిత భవిష్యత్ ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు సొంతం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులను భవిష్యత్ సాంకేతిక సవాళ్లకు సిద్ధం చేయడంతో పాటు, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించేందుకు ఈ గూగుల్ ఏఐ ల్యాబ్ ఒక కీలక వేదికగా నిలుస్తుందని వైస్ చాన్స్‌లర్ పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాల సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో ప్రపంచవ్యాప్తంగా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే స్థాయికి ఎదుగుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్య, పరిశోధన మరియు ఆవిష్కరణ అవకాశాలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తోందని, గూగుల్ ఏఐ ల్యాబ్ ఆ దిశగా మరో మైలురాయిగా నిలుస్తుందని వైస్ చాన్స్‌లర్ తెలిపారు.

# ఈనెల 12న టిడిపి విజయోత్సవ సభ--తూనుగుంట్ల సాయిబాబా

**భట్టిప్రోలు జూన్ 2 మనసులో మాట**

తెలుగుదేశం మరియు కూటమి ప్రజా ప్రభుత్వము ఏర్పడి రెండు సంవత్సరములు ప్రజా రంజక పరిపాలన పూర్తి అయిన సందర్భంగా ఈనెల 12 వ తేదీన విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి గం.630 లకు భట్టిప్రోలు శ్రీ వాసవి దేవస్థానం వద్ద " రెండు సంవత్సరాల విజయోత్సవ సభ " ఏర్పాటు చేయబడుతుందని ఆయన పేర్కొన్నారు.

కావున తెలుగుదేశం మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ తప్పక విచ్చేయ వలసిందిగా సాయిబాబా కోరారు

ఈ సమావేశ విషయాలు మన తోటి కార్యకర్తలకు కూడా తెలియచేసి,వారిని కూడా ఆహ్వానించ వలసినదిగా ఆయన తెలిపారు.



# కిల్కారి కాల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**నాదెండ్ల జూన్ 2 మనసులోమాట**

కేంద్ర ప్రభుత్వం గర్భిణీలు బాలింతలకు ప్రవేశపెట్టిన కిల్కారి కాల్ సేవలు సకరంగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆశ మోడల్ అధికారి సురేష్ అన్నారు. మండల కేంద్రమైన నాదెండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కిల్కారి కాల్ సేవలపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మాత శిశు మరణాలు తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం పెట్టింది అన్నారు. ఈ కిల్కారి కాల్ ద్వారా తల్లి మరియు బిడ్డల యొక్క ఆరోగ్య సమాచారం అందించబడుతుందన్నారు. ఈ కిల్కారి కాల్స్ గర్భిణి నాలుగవ నెల మొదలుకొని పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు వర్తిస్తాయి అన్నారు. ఈ కిల్కారి వాయిస్ కాల్స్ నెలకు ఒకసారి గర్భిణి, బాలింతల యొక్క మొబైల్స్ కి వస్తాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ 911600403660 ఈ కాల్ నెంబర్ ని గర్భిణీలు మరియు



బాలింతలు వారి మొబైల్ లో సేవ్ చేసుకున్నట్లయితే కాల్ వచ్చినప్పుడు వ్యక్తి పూర్తిగా సమాచారాన్ని వెన కలుగుతారన్నారు. ఒకవేళ మరల తిరిగి ఆ సమాచారాన్ని వినాలంటే 14423 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు చేసి వినవచ్చు అన్నారు. ఈ సేవలను గర్భిణీలు బాలింతలు సక్రమంగా వినియోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ చంద్రశేఖర్, కిల్కారి పిఓ రాజు, సిహెచ్ఓ అమల, పీహెచ్ఎన్ ఎమ్మెల్యే హెచ్ పీ లు, ఏఎన్ఎంలు మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బర్ధలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# అగ్ని బాదిత పసుపు రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర లేదు

- 8న దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ముట్టడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం



**తెనాలి జూన్02(మనసులో మాట)**

రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా గాని దుగ్గిరాల శుభమహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని బాధ్యత పసుపు రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు క్వింటాల్కు 7వేల రూపాయలు పరిహారం ఇప్పించటంలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా ఈనెల 8వ తేదీన దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ యార్డు ముట్టడికి మంగళవారం స్థానిక కొత్తపేట ఎన్జీవోస్ కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి అధ్యక్షత జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పసుపు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జొన్న శివశంకరరావు మాట్లాడుతూ శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీ అగ్ని ప్రమాదం జరిగినప్పుడు క్వింటాల్ పసుపు ధర 13400రూపాయిలు ఉందన్నారు. కానీ మంత్రి అచ్చం నాయుడుతో జరిగిన ఒప్పందంలో క్వింటాల్కు 7వేలు ఇప్పించాలని కోరినా గాని రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం పసుపు రైతులకు సహాయం చేయడంలో అలసత్వం వహిస్తుందని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం దుగ్గిరాల తహసిల్దార్ కార్యాలయం వద్ద దీక్షలు సందర్భంగా వచ్చిన ప్రస్తుత కేంద్ర మంత్రి డాక్టర్ పెమసాని చంద్రశేఖర్ రాబోయే మూడు నెలలు ఆగండి తమ ప్రభుత్వం వస్తుంది అని పేర్కొన్నారని, రెండు సంవత్సరాల నాలుగు నెలలు గడుస్తున్నా గాని ఇంతవరకు పసుపు రైతులకు అరకొర డబ్బులు ఇవ్వటమే గాని పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వకపోవడంలో గల ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేంద్రమంత్రి కార్యాలయం నుండి 5వేలకు సంతకాలు పెట్టి భవిష్యత్తులో పసుపు రైతులు వారి వారసులు ఎటువంటి లావాదేవీలు జరపరాదని సంతకం పెట్టమని చెప్పటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తెచ్చిన మోడీ ప్రభుత్వం రైతుల ఉద్యమానికి తలవంచి పార్లమెంట్ లో క్షమాపణ చెప్పి బిల్లును ఉపసంహరించుకుందని గుర్తుచేశారు. పసుపు రైతులు ఆందోళన చేయకుండా ఏ ప్రభుత్వం రైతులకు న్యాయం చేయదన్నారు.ఈనెల 8వ తేదీన దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ యార్డు ముట్టడి 15వ తేదీన వ్యవసాయ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కొల్లిపర బాబు ప్రసాద్ మాట్లాడుతూ శుభమహేశ్వరి కోల్డ్ స్టోరేజీ యజమాని నిర్లక్ష్యం కారణంగానే పసుపు పంట బూడిదగా మారిందని ఆయన ఆవేదన చెందారు. ఇప్పటికీ ప్రభుత్వ అధికారులు యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ఆయన ఆక్షేపించారు. అప్పటి ప్రతిపక్ష నేత ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాసిన లేఖను ఒక్కసారి సీఎంఓ కార్యాలయం తెరచి చూడాలని ఆయన కోరారు. అప్పటి మార్కెట్ రేట్ ప్రకారం పసుపు డబ్బు చెల్లించాలని ఇన్సూరెన్స్ ఇవ్వాలని భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆ లేఖలో ముఖ్యమంత్రి తెలిపినట్లు ప్రసాద్ వివరించారు. ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించి వెంటనే పసుపు రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాది పట్టణ పరిసరాల అభివృద్ధి సంఘం అధ్యక్షులు దరిశి శివకోటేశ్వరావు మాట్లాడుతూ పోలీసులు ప్రభుత్వ యంత్రాంగం స్పందించి పసుపు రైతులను ఆదుకోవడంలో విఫలమైందని చెప్పారు.ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని పసుపు రైతులను ఆదుకోవాలని కోరారు. శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ అందరికీ శుభం చేకూర్చే పసుపు కోల్డ్ స్టోరేజీ బాధితులకు శుభం చేకూర్చలేదని తెలిపారు. శుభం మహేశ్వరి గోల్డ్ స్టోరేజ్ యజమానితోపాటు ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యం కారణంగానే పసుపు రైతులు రోడ్డున పడాల్సి వచ్చిందని ఆవేదన చెందారు. బాదిత పసుపు రైతుల సంఘం నాయకులు గద్దె శ్రీహరి మాట్లాడుతూ ఒక చిన్నారికి 16 కోట్ల రూపాయలు వైద్య సహాయం చేసిన మంత్రి లోకేష్ పసుపు రైతులకు 10 కోట్లు ఇప్పించలేరా ఆయన ప్రశ్నించారు. రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం ఎన్జీవో కళ్యాణమండపం నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించారు. వర్ధిల్లాలి పసుపు రైతుల ఐక్యత. కోల్డ్ స్టోరేజ్ యజమాని చట్ట ప్రకారం శిక్షించాలి అరెస్టు చేయాలి అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి గుళ్ళపలి వెంకట సుబ్బారావు షేక్ హుస్సేన్ వలి, వెంకటప్ప రెడ్డి, ఎర్రి వెంకటేశ్వరరావు, భీమవరపు చిన్నరామిరెడ్డి, కళ్లం శ్రీనివాస్ రెడ్డి,రవి కిషోర్ లంకి రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, కోడూరు ఆంజనేయులు, రావెల రాజేష్, జి. నాగేశ్వరరావు,టి.వీర రాఘవులు ,బొల్లిమంత రామారావు, జొన్నల కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయ నిర్వహణ అధికారి శ్రీధర్ కు వినతి

# నేడు వెల్లటూరులో తెలుగుదేశం పార్టీ సమావేశం--రాజశేఖర్

**భట్టిప్రోలు జూన్ 2 మనసులో మాట**

భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో బుధవారం ఉదయం 10 గంటలకు పోలింగ్ బూత్ ఇన్చార్జిల సమావేశం ఏర్పాటు చేసినట్లు వెల్లటూరు యూనిట్ ఇన్చార్జి కొల్లి రాజశేఖర్ మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్లటూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పోలింగ్ బూత్ ఇంచార్జి ల సమావేశం జరుగునని,కావున వెల్లటూరు యూనిట్ లోని 229,230,231,232,233 పోలింగ్ బూత్ లకు సంబంధించిన ఇంచార్జ్ లు,సహా ఇంచార్జ్ లు ఉదయం 10 గంటలకు వెల్లటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకోవాల్సిందిగ






# త్రికోటేశ్వర స్వామి దర్శించుకున్న టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు టి డి జనార్ధన్

**చిలకలూరిపేట జూన్ 2 మనసులో మాట**

ప్రముఖ శైవ క్షేత్రం కోటప్పకొండ లో స్వయంభూ మూర్తిగా వెలిసిన శ్రీ త్రికోటేశ్వర స్వామి వారిని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు డి టి జనార్ధన్ దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి దాసరి చంద్రశేఖర రావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ప్రత్యేక అభిషేక కార్యక్రమాల పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఆయన వెంట పల్నాడు జిల్లా తెలుగు యువత నాయకులు నన్నపనేని టరిష్, జీడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర ర్లు,దగ్గుమల్లి సాంబశివరావు, చుండి భరత్ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాద స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు వాటర్ కూలింగ్ రిఫ్రిజిరేటర్ బహుకరణ

**వేటపాలెం జూన్ 2 మనసులో మాట**

వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు వేసవి కాలంలో చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో బాపట్ల జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు, చీరాల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దోగిపర్తి బాలకృష్ణ వాటర్ కూలింగ్ రిఫ్రిజిరేటర్‌ను బహుకరించారు.

చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేటపాలెం స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి. జనార్ధన్ రిఫ్రిజిరేటర్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాగబత్తుని పోతురాజు, వైశ్య ఫెడరేషన్ సభ్యులు కొత్త శ్రీనివాసరావు, చుండూరు సురేష్, మాజేటి వెంకట సుబ్బారావు, గట్టా రమేష్, చుండూరు నాగాంజనేయులు, శేఖర్, గ్రామ ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమాన్ని పలువురు అభినందించారు.

మనసులో మాట
KANCHARLA

# మంగళవారం నుంచి హజ్ యాత్రికుల రాక ప్రారంభం

**మనసులో మాట న్యూస్ జూన్ 02**
**గుంటూరు**



హజ్ యాత్ర ముగించుకుని స్వదేశాలకు వచ్చిన హాజీలకు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష

విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ద్వారా పవిత్ర హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులు విజయవంతంగా యాత్రను ముగించుకుని తిరిగి స్వదేశానికి చేరుకుంటున్నట్లు రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ హసన్ భాష తెలిపారు. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేక విమానాల ద్వారా హజ్ యాత్రికులు విజయవాడ గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటున్నారని ఆయన గుంటూరు కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా హాజీ హసన్ భాష మాట్లాడుతూ పవిత్ర హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి వస్తున్న హాజీలకు రాష్ట్ర హజ్ కమిటీ తరఫున హృదయపూర్వక స్వాగతం పలికినట్లు తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి మొదటి దశలో ఏప్రిల్ 18, 19 తేదీల్లో బయలుదేరిన 333 మంది హజ్ యాత్రికులు తిరిగి మూడు ప్రత్యేక విమానాల ద్వారా స్వదేశానికి చేరుకుంటున్నారని వెల్లడించారు.

రోజుకు 111 మంది చొప్పున మంగళవారం, బుధవారం, గురువారం మూడు రోజుల వ్యవధిలో యాత్రికులు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని తెలిపారు. జూన్ 2న మధ్యాహ్నం 1.10 గంటలకు, జూన్ 3న మధ్యాహ్నం 1.00 గంటలకు, జూన్ 4న రాత్రి 11.20 గంటలకు ప్రత్యేక విమానాలు విజయవాడకు చేరుకుంటాయని పేర్కొన్నారు.

హజ్ యాత్రికుల రాక సందర్భంగా ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా విమానాశ్రయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. యాత్రికుల కుటుంబ సభ్యులు, బంధువులు విమానాల సమయాలను గమనించి స్వాగత కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఈ ఏడాది దాదాపు 2,000 మంది హజ్ యాత్రికులు పవిత్ర మక్కా, మదీనా నగరాలకు వెళ్లారని, వారందరూ సురక్షితంగా యాత్రను పూర్తి చేసుకుని తిరిగి రావడం ఆనందదాయకమని హాజీ హసన్ భాష అన్నారు. హజ్ యాత్రికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్ యాత్రకు వెళ్లి వచ్చిన ప్రతి యాత్రికుడికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వం మైనార్టీల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్న ప్రతి హాజీకి అభినందనలు తెలియజేస్తూ, వారి ప్రార్థనలు రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సుభిక్షం తీసుకురావాలని ఆకాంక్షించారు.

హజ్ యాత్రికుల రాక సందర్భంగా రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు, జిల్లా హజ్ కమిటీ ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, స్వచ్ఛంద సేవకులు, యాత్రికుల కుటుంబ సభ్యులు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుని వారికి ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించి యాత్ర విజయవంతంగా పూర్తిచేసుకుని రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హజ్ యాత్రికుల రాకతో వారి కుటుంబాల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. పవిత్ర హజ్ యాత్ర అనంతరం స్వదేశానికి చేరుకున్న హాజీలను బంధుమిత్రులు ఆప్యాయంగా ఆహ్వానించడంతో గన్నవరం విమానాశ్రయం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

మౌలానా ముస్తాక్ అహ్మద్, మొహమ్మద్ షిబ్లి, హజ్ కమిటీ డైరక్టర్లు మౌలానా అబిద్ మన్సూర్ అలీ అహ్మద్ మాబు భాష, హజ్ కమిటీ సి ఈ ఓ గౌస్ పీరా పాల్గొని విజయవంతం చేశారని ఆయన చెప్పారు. ఈ హజ్ యాత్రకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో పాటు రాష్ట్ర మైనార్టీ శాఖ, న్యాయశాఖ మంత్రి ఫరూక్, శాసనమండలి మాజీ చైర్మన్ ప్రభుత్వ సలహాదారుడు షరీఫ్ ప్రోత్సాహంతో ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని హసన్ భాష ప్రకటించారు. సాగర్ రాజు, పార్వతయ్య, కుమారి చాంద్ బి , ఆఫీసు సిబ్బంది వీరనారాయణమ్మ, లలిత, ఐఆర్టికె హరికుమార్ తదితరులు పాల్గొన్నారు

# కలకలం సృష్టించిన వేణు ఉదంతం

**నాదెండ్ల జూన్ 2 మనసులోమాట**





బిటెక్ విద్యార్థి కిడ్నాప్ కు గురయ్యాడని మండలంలోని సోమవారం రాత్రి కలకలం సృష్టించగా కిడ్నాప్ కలకలం సృష్టించిన వ్యక్తి కుటుంబ సభ్యులు ఆందోళనకు గురైన సంఘటన మండలంలోని కనపర్రు గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, కనపర్రు గ్రామానికి చెందిన వైసిపి చిలకలూరిపేట నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుంజి శ్రీనివాస రావు తమ్ముడు రవి కుమారుడు వేణు బీటెక్ పూర్తి చేసి ఉద్యోగం వెతుక్కుంటున్నాడు. మండలం లోని సాతులూరు ఎస్సీ కాలనీకి చెందిన అమర్లపూడి సాగర్ డిగ్రీ వరకు చదివాడు, వేణు, సాగర్ గత నాలుగు సంవత్సరాల నుంచి స్నేహితులుగా కొనసాగుతున్నారు. వేణు అప్పుడప్పుడు సాగర్ వద్దకు వచ్చి వెళుతుంటాడు, సోమవారం కనపర్రు గ్రామం నుండి నరసరావుపేటలో వైసీపీ ఆధ్వర్యంలో డీఎస్పీకి వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొనేందుకు వెళ్లి ర్యాలీ అనంతరం నరసరావుపేట నుండి సాతులూరు సాగర్ వద్దకు వచ్చాడు. రాత్రి 8 గంటల సమయంలో సాగర్, వేణు బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాగానే ద్విచక్ర వాహనంపై నలుగురు వ్యక్తులు వచ్చి మేము పోలీసులము అని చెప్పి వేనుని బలవంతంగా ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని వెళ్లారు. వచ్చిన పోలీసులు పలానా పోలీస్ స్టేషన్ అని మేము కేసు మీద వచ్చామని చెప్పకుండా వేణుని తీసుకుని వెళ్లడంతో అందరూ కిడ్నాప్ గా భావించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వేణు ఫోను స్విచ్ ఆఫ్ చేసి ఉండటంతో కిడ్నాప్ కు కలకలం మరింత బలపడింది.కుటుంబ సభ్యులు రాత్రి 12 గంటల సమయంలో నాదెండ్ల పోలీస్ స్టేషన్లో వేణు ని కిడ్నాప్ చేశారని ఫిర్యాదు చేశారు. ఎస్సై వెంకటేశ్వరరావు ఫిర్యాదు నమోదు చేసి మంగళవారం మధ్యాహ్నం నాదెండ్ల పోలీస్ స్టేషన్ ట్రైన్ ఐపీఎస్ జాదారపు నిరంజన్ మహేందర్ సిన్హా, ఎస్సై వెంకటేశ్వరరావు సిబ్బందితో వేణు కుటుంబ సభ్యులను వెంటబెట్టుకుని వచ్చి ఎస్సీ కాలనీలో ఉన్న సాగర్ ఇంటి వద్ద సాగర్ ను సాగర్ కుటుంబ సభ్యులను విచారించారు. అనంతరం వేణు కుటుంబ సభ్యులు ట్రైనీ ఎస్పీ వెళ్లిన తర్వాత ఎస్సై వెంకటేశ్వరరావు సిబ్బంది గ్రామంలోనే సీసీ కెమెరాలు పరిశీలిద్దామని బయలుదేరగా మియాపూర్ పోలీస్ స్టేషన్ నుండి ఎస్ఐ వెంకటేశ్వరరావుకు ఫోన్ వచ్చింది. 742/2026 క్రైమ్ నెంబర్లు వేణుని కానిస్టేబులు అదుపులోకి తీసుకొని మియాపూర్ తీసుకువచ్చినట్టు తెలిపారు. ఈ సమాచారంతో వేణు కిడ్నాప్ కాలేదని అందరూ ఊపిరి పీల్చుకున్నారు. హైదరాబాద్ షేర్ లింగంపల్లి మండలం మియాపూర్ వెంకటేశ్వర నగర్ కృష్ణారెడ్డి రెసిడెన్స్ లో ఫ్లాట్ నెంబర్ 101 లో ఏదాది మార్చి 23వ తేదీన టి రాజేష్ అనే వ్యక్తి తన బెడ్ రూమ్ లో కప్బోర్డ్ లో 20 లక్షలు పెట్టాడు. మే 14వ తేదీన కబోర్డ్ లో తెరిచి చూడగా 20 లక్షలు కనిపించలేదు, దీనిపై మియాపూర్ పోలీస్ స్టేషన్లో రాజేష్ ఫిర్యాదు చేయగా స్టేషన్ ఇన్స్పెక్టర్ గంట రమేష్ నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వేణు హైదరాబాదులో కొద్దిరోజులు మరో ముగ్గురు వ్యక్తులతో కలిసి ఒక రూమ్ లో ఉండటంతో వారిపై అనుమానం పెంచుకొని వారిని అదుపులోకి తీసుకోగా విచారించగా వేణు పేరు చెప్పినట్లు, వేణు ఫోను సిగ్నల్స్ ఆధారంగా లొకేషన్ గుర్తించి వేనుని అదుపులోకి తీసుకొని హైదరాబాద్ కు తరలించారు. కిడ్నాప్ కాదని తెలుసుకున్న



## చీరాల పేరాల ఉద్యమకర్త దుగ్గిరాల ఆశయ సాధనకు కృషి చేద్దాం

**చీరాల జూన్ 2 ( మనసులో మాట)**

చీరాల పేరాల ఉద్యమ రూపకర్త దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ దేవరాజు అన్నారు. మంగళవారం దుగ్గిరాల గోపాలకృష్ణయ్య 137వ జయంతి సందర్భంగా విడుదల చేసిన ఒక ప్రకటనలో దుగ్గిరాల సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రముఖ స్వతంత్ర సమరయోధులు, శ్రీరామ దండు వ్యవస్థాపకులు, సహాయ నిరాకరణ ఉద్యమ సూత్రధారి శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణ ఆశయ సాధనకు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శ్రీ వివేకానంద సేవా సమితి వ్యవస్థాపకులు సర్విశెట్టి సుబ్బరామయ్య, బిజెపి జిల్లా నాయకులు కోట వెంకట రామకృష్ణ, వరపర్ల అరుణ్ తో కలిసి దుగ్గిరాల గోపాలకృష్ణ స్మారక మందిరము, గ్రంథాలయం, శ్రీ కోదండ రామాలయం నిర్మించుటకు స్థల సేకరణ కోసం ఆర్టీసీ గ్యారేజ్ దగ్గర ఉన్నటువంటి దుగ్గిరాల గోపాలకృష్ణయ్య వినియోగించినటువంటి బావి మరియు గోపాల కృష్ణయ్య కి సంబంధించిన 2 ఎకరాల స్థల నిర్ధారణ కోసం ప్రభుత్వ సర్వేయర్ తో కలిసి పరిశీలించడం జరిగినది. అన్ని పార్టీలను కలుపుకొని దుగ్గిరాల గోపాలకృష్ణ స్మార్త మందిరం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. చీరాల పేరాల ఉద్యమం ద్వారా చారిత్రాత్మక గుర్తింపుని తెచ్చిన గోపాలకృష్ణ సేవలను చీరాల పేరాల


SRI KANCHERLA ATCHUTA RAO
PROUDLY PRESENTS
SSLS creations
SSLS CREATIONS
Yadha Kumar's
- VICTORY OVER ENEMIES
Coming Soon..!!
PRODUCER K. UPENDRA
DIRECTOR YADHA KUMAR
CO PRODUCERS K SUBBA LAKSHMI, K SUNITHA
GUNA SEKHARAN RAGHU KUNCHE SHYAM KUMAR .P PRASADULA MADHU BABU DRAGON PRAKASH LOOKS RAJSEKHAR
UTTAR KUMAR CHANDU RAMESH SURYANARAYANA TRINADH BABU K. JANARDHAN SURYA CHANDRA RAMANA PUSHYAMI SURYA PRAKASH RAO
SFX